**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ

# సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV


రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం।। సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు ఆదివారం 12-10-2025 సంపుటి : 11 సంచిక : 241 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# అన్ని మున్సిపాల్టీల్లో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు



అమరావతి, అక్టోబర్ 11: మోడరన్ కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో వీటిని ఏర్పాటు చేశామని వివరించారు. ఇది చూస్తుంటూ.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తుందని ఆయన పేర్కొన్నారు. శనివారం నెల్లూరు మైపాడు గేటు వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను వర్చువల్ విధానం ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అన్ని మున్సిపాల్టీలలో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.ఈ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారని మండిపడ్డారు. ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నామని.. ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. కానీ దీనిని సైతం రాజకీయం చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకపై మద్యం సీసాలపై హోలోగ్రామ్ ఉంటుందని.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో శవ రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. తప్పుడు ప్రచారాలు చేస్తే తాట తీస్తానంటూ వారిని హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే సహించబోమని క్లియర్ కట్‌గా వార్నింగ్ ఇచ్చారు. తాము మంచిగా ఉంటామని.. మీ జీవన ప్రమాణాల కోసం పని చేస్తామంటూ ప్రజలకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.అలాగే మెడికల్ కాలేజీలపై సైతం అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కాలేజీలు వస్తే.. 180 సీట్లు అదనంగా వస్తాయని.. తద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన ఈ 16 నెలల్లో చేసింది ప్రారంభం మాత్రమేనని.. చేయాల్సింది చాలా ఉందన్నారు. అయితే విధ్వంసాన్ని అధిగమించడం అంతా ఈజీ కాదని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకి ఏఐ అవసరమని స్పష్టం చేశారు. విశాఖకి రూ. 90 వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు. అలాగే రూ.లక్ష కోట్లతో స్టీల్ ఫ్యాక్టరీ విశాఖకు రానుందని ప్రకటించారు.రాష్ట్రంలో నదుల అనుసంధానం చేస్తామని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం నదుల్లో నీరు పుష్కలంగా ఉందని.. ఈ నీటిని రెండు పంటలకి సాగునీరుగా అందిస్తున్నామన్నారు. మెప్మా, డ్వాక్రా ద్వారా లక్ష మందిని పారిశ్రామికవేత్తలని తయారు చేయాలని ప్రణాళిక రచిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

అయితే కూటమి పార్టీలని ఆశీర్వదించాలని ఎన్నికలకి ముందు తాను కోరానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తానెప్పుడు చూడని విధంగా నెల్లూరులో జరిగిన ఎన్నికల సభకి ప్రజలు భారీగా తరలి వచ్చారన్నారు. అదే చిత్తశుద్ధి, అంకితభావంతో తాను పని చేస్తున్నానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు.ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఒకప్పుడు ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని భావించామని.. కానీ ప్రస్తుతం ఏ దేశంలో చూసినా మన ఐటీ ఉద్యోగులే ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరులో ముందుగానే దీపావళి వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చమత్కరించారు.ఈ సందర్భంగా మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు నేరుగా మాట్లాడారు. దుకాణాలు పొందడంతోపాటు నూతన వ్యాపారాలు చేపట్టిన మహిళలు.. తమ ఆనందాన్ని సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు.

## ప్రధాని మోదీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఖరారు.. వివరాలివే..



కర్నూలు, అక్టోబరు 11 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 16వ తేదీన కర్నూలు జిల్లా పర్యటనకు ప్రధాని మోదీ రానున్నారు. ఉదయం 7:50 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరనున్నారు ప్రధాని మోదీ. 16వ తేదీన ఉదయం 10:20 గంటలకు కర్నూలు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని.. అనంతరం హెలికాప్టర్‌లో సున్నిపెంటకు బయలు దేరుతారు.అక్కడ నుంచి ఉదయం 11:10 గంటలకు రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కి చేరుకోనున్నారు ప్రధాని. 16వ తేదీన ఉదయం 11:45 గంటలకు భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకోనున్నారు. మధ్యాహ్నం 1:40 గంటలకు సున్నిపెంటలో హెలిప్యాడ్ నుంచి నన్నూరు హెలిప్యాడ్‌కు బయలుదేరనున్నారు.మధ్యాహ్నం 2:30 గంటలకు రాగ మయూరి గ్రీన్ హిల్స్ వెంచర్‌కు చేరుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం రాగమయూరి గ్రీన్ హిల్స్‌లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు.

# మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్న పేర్ని

## మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ,అక్టోబర్11: బందరులో ఓటమికి పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయి బజారు రౌడీలా ప్రవర్తిస్తున్నారని మాజీ మంత్రి పేర్నినానిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నాని తీరుపై మండిపడ్డారు. ఒకప్పుడు ప్రజా ప్రతినిధిని అనే విచక్షణ మరిచి పశువు కంటే హీనంగా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. కల్తీ మద్యం కేసులోనే పేర్ని నాని అరెస్టై జైలుకెళ్లిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. బందరులో తెలుగు దేశం నాయకుల్ని తాను కంట్రోల్ చేస్తున్నా కాబట్టి పేర్ని నాని ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు తమకు నేర్పిన క్రమశిక్షణ కారణంగానే తెలుగు దేశం శ్రేణులు సంయమనం పాటిస్తున్నారని వెల్లడించారు. టీడీపీ నాయకులు ఎక్కడ కంట్రోల్ తప్పుతారో అనే భయంతో వారిని రోజూ సముదాయించాల్సి వస్తోందన్నారు. ఇదే తీరు కొనసాగితే పేర్ని నాని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. టీడీపీ శ్రేణులతో తన్నులు తిని సానుభూతి పొందాలని పేర్ని నాని భావిస్తున్నాడేమో అంటూ ఎద్దేవా చేశారు. పేర్ని నాని ఆగడలపై న్యాయ సలహా తీసుకుని చట్టపరంగా ముందుకెళ్తున్నా మన్నారు. అతని అసత్య ప్రచారాలపై పరువు నష్టం దావా కూడా వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మొలకల చెరువు కల్తీ మద్యంపై పూర్తి విచారణ జరుగుతోందని తెలిపారు.

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
సాగు వ్యవయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ
ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ



న్యూఢిల్లీ,అక్టోబరు11: దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయం పై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు.

# ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

## కాలుష్య నియంత్రణ అధికారులతో పవన్ చర్చలు

అమరావతి,అక్టోబరు11:ఉప్పాడ మత్స్యకారులతో చర్చించిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య సమస్యలపై చర్యలకు ఉపక్రమించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు.



కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

# రాహుల్‌కు నోబెల్ శాంతి బహుమతి..!: కాంగ్రెస్ నేత

న్యూఢిల్లీ, అక్టోబర్ 11: వెనిజులాలూ శాంతి ప్రక్రియ నెలకొల్పే క్రమంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రతిపక్ష నేత, కార్యకర్త మరియా కొరినా మచాడో నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. అయితే ఆమెకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీకి సారూప్యత ఉందని కాంగ్రెస్ పార్టీ నేత సురేంద్ర సింగ్ రాజ్‌పుట్ అభిప్రాయ పడ్డారు.వెనెజువెలాలో ఆమె ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటం చేస్తే.. భారత్‌లో రాజ్యాంగాన్ని రక్షించేందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఆయన సైతం ఈ శాంతి బహుమతికి అర్హుడని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి లోక్ సభ స్థానం నుంచి ఆయన గెలుపొందారన్నారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేంద్ర సింగ్ రాజ్‌పుట్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ప్రధాని నరేంద్ర మోదీతోపాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అంతం చేసేందుకు కుట్రలు చేస్తోందని రాహుల్ గాంధీ విమర్శిస్తున్నారు. వివిధ సందర్భాల్లో పలు వేదికపై నుంచి ఆయన ఈ తరహా విమర్శలు సంధిస్తున్నారు. అలాగే ప్రజల ప్రజాస్వామ్య హక్కులతోపాటు భారత రాజ్యాంగాన్ని సైతం రక్షించేందుకు తాను యుద్ధం చేస్తున్నట్లు ఇప్పటికే పలుమార్లు రాహుల్ గాంధీ ప్రకటించిన విషయం విదితమే.రాహుల్ వ్యాఖ్యలు.. తొసిపుచ్చిన బీజేపీ అయితే రాహుల్ గాంధీ చేసిన ఈ ఆరోపణలను బీజేపీ ఇప్పటికే తోసిపుచ్చింది. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడైన రాహుల్ గాంధీ భారత వ్యతిరేక శక్తుల జెండా మోసే వ్యక్తిగా అభివర్ణించింది. ఆయన స్వభావమే అంత అని బీజేపీ ఇప్పటికే వివరించింది.



# అలా ఉంటే జగన్ తట్టుకోలేడు...

## పల్లా షాకింగ్ కామెంట్స్

అమరావతి, అక్టోబర్ 11: కూటమి ప్రభుత్వం మూడు ప్రాంతాలనూ సమానంగా అభివృద్ధి చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... విశాఖపట్నం దేశంలో అతిపెద్ద డేటా వ్యాలీగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ వరల్డ్ డేటా సెంటర్‌గా మారబోతుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులు వైసీపీ నాయకుల వల్ల భయపడిపోతున్నారని మండిపడ్డారు. 2047 లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని వెల్లడించారు. మెడికల్ కాలేజీలు, స్టీల్ ప్లాంట్ ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్‌పరం కావని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలు పూర్తి కావాలంటే రూ. 7,300 కోట్లు కావాలన్నారు.కాలేజీలను పూర్తి చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వైసీపీపై ఫైర్ అయ్యారు పల్లా. పీపీపీ విధానం వల్ల ఎవరికీ నష్టం జరగదన్నారు. లిక్కర్ వ్యవహారంలో తాము ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని చెప్పారు. గత పాలకులు చేసిన పాపాలే ఇప్పుడు శాపాలయ్యాయని విమర్శించారు.



# సంపాదకీయం

ఆదివారం 12-10-2025

## మహాశాస్తా, శాస్తి చేయవా...

శబరిమల బంగారం వ్యవహారంలో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. శబరిమల ఆలయ గర్భగుడిలో ఉండే అత్యంత పురాతన యోగదండం, దశాబ్దాల నాటి రుద్రాక్షమాల అదృశ్యమైనట్లు వెల్లడైంది. 2018లో ఈ వస్తువులను బంగారు పూత పూయించడానికి తరలించినప్పటికీ, అవి తిరిగి ఆలయానికి చేరలేదని సమాచారం. ఆలయ బోర్డు సభ్యుల కథనం ప్రకారం, యోగదండం బంగారు పూత కోసం తీసుకెళ్లిన తర్వాత, కొత్త యోగదండం వచ్చినప్పటికీ పాతది మాయమైంది.ప్రస్తుతం శబరిమల అయ్యప్ప క్షేత్రానికి సంబంధించిన ఓ వివాదం కేరళాలో నడుస్తోంది. అయ్యప్ప స్వామికి సంబంధించి కిలోల కొద్ది బంగారం మాయమవ్వడంతో ఈ విషయం కాస్త కేరళ రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అయితే తాజాగా అయ్యప్ప క్షేత్రంలోని బంగారం మాయం అవ్వడం గురించి కొన్ని సంచలన విషయాలు బయటికి వస్తున్నాయి. ఇందులో భాగంగా ఇప్పుడు మనం ఓ విషయం గురించి చూద్దాం. 2019లో కేరళలోని అయ్యప్ప స్వామి గర్భగుడిలో ఉండే ద్వారపాలక విగ్రహాలకు బంగారం పూత పూయాలని వాటిని బయటకు తీశారు. అయితే ఆ సమయంలో మళ్ళీ గుడిలో పెట్టే సమయంలో దాదాపు నాలుగు కిలోల బంగారం మాయమైంది అనే విషయం వెలుగులోకి రావడంతో ఇది కాస్త హైకోర్టులోకి వెళ్ళింది. దాంతో పూర్తి జాబితా రెడీ చేయాలి అని మాజీ న్యాయమూర్తిని అక్కడి సర్వోన్నత న్యాయస్థానం నియమించింది. అయితే ఈ కేసు హైకోర్టులో ఉండగానే ఈ ఏడాది హైకోర్టులో ఉండగానే హై కోర్ట్ కి చెప్పకుండానే మళ్లీ విగ్రహాలు బంగారం పూత కోసం బయటికి తీశారు. అయితే ఈ వివాదం ఇలా కొనసాగుతున్న వేళ తాజాగా నేషనల్ మీడియా సంస్థలు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించగా.. ఇందులో కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. అప్పట్లో మలయాళ నటుడు జయరాం ఇంట్లోకి పూజ నిర్వహించడం కోసం ఆ విగ్రహాలను తరలించారు అనే విషయం బయటపడింది.అయితే బంగారం పూత కోసం తీసిన ఆ విగ్రహాలను నేరుగా షాప్ కి తీసుకెళ్లకుండా కొన్ని ప్రైవేట్ ఆలయాలకు, వివిధ ప్రదేశాలకు తరలించి పూజలు నిర్వహించారు. మలయాళ నటుడు జయరాం ఇంట్లో పూజ కోసం విగ్రహాలని తరలించగా ఆ తర్వాత విగ్రహాలను శబరిమల తీసుకెళ్లారు. ఆ సమయంలో బంగారు కవచాలను జయరాం ఇంట్లో పూజలో పెట్టారు. మళ్ళీ పూజ అయిపోయాక శబరిమలకు తరలించారు. ఇలా విగ్రహాలను నేరుగా షాప్ కి కాకుండా ప్రైవేటు ప్లేసులకి వివిధ ప్రదేశాలకు ఎందుకు తరలించారు అనే అనుమానం వ్యక్తం అవుతుంది. గుడిలోని ద్వారపాలకులు, పీఠాలపై ఉన్న బంగారు పూతను టీడీబీ అధికారులు రహస్యంగా తీసేశారని శబరిమల ప్రత్యేక కమిషనర్ కేరళ హైకోర్టుకు నివేదించడంతో ఈ మొత్తం వ్యవహారం మొదలైంది. సెప్టెంబర్ 7న మరమ్మత్తుల కోసం చెన్నైకి పంపినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. అయితే 2019లో ఇలాగే మరమ్మత్తు చేసినప్పుడు కూడా బంగారం బరువులో తేడాలు వచ్చాయి. దీంతో కేరళ హైకోర్టు ఈసారి స్వయంగా విచారణ మొదలుపెట్టింది. విచారణలో తెలిసిన విషయాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. 1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను ఎఆః రికార్డుల్లో 'రాగి పలకలు' అని తప్పుగా రాశారు. కానీ 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని టీడీబీ దాచిపెట్టింది. శబరిమల సన్నిధానంలోని ముఖ్య భాగాలకు 1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ మొత్తం 30.291 కిలోల బంగారాన్ని స్పాన్సర్ చేసింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. ద్వారపాలకుల మరమ్మత్తులు సన్నిధానంలోనే జరగాలని ఎఆః నిబంధనలు చెప్తున్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్‌కు అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదంగా మారింది. 2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్, వాటిని మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నటుడు జయరామ్ కూడా పాల్గొన్నారు. 2019లో మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. కానీ బోర్డు దీన్ని పట్టించుకోలేదు. హైకోర్టు విచారణలో ట్రావెన్ కోర్ బోర్డు నిర్లక్ష్యం, అక్రమాలు బయటపడ్డాయి.1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను ఎఆః తమ రికార్డుల్లో 'రాగి పలకలు'గా తప్పుగా నమోదు చేసింది. 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని బోర్డు ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టింది.1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్, సన్నిధానంలోని ముఖ్య భాగాలకు మొత్తం 30.291 కిలోల బంగారాన్ని విరాళంగా ఇచ్చింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. 4.5 కిలోల బంగారం మాయం వెనుక మిస్టరీద్వారపాలకుల మరమ్మత్తులు ఆలయ సన్నిధానంలోనే జరగాలనే ఎఆః నిబంధన ఉన్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్ అనే వ్యక్తికి అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదమైంది.2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్.. మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఆ ఏడాది మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. ఈ భారీ తేడాను కూడా బోర్డు పట్టించుకోలేదు. 2023లోనూ బంగారం పూత మరమ్మత్తు బాధ్యతను ఉన్నికృష్ణన్ మళ్లీ పొట్టి అనే వ్యాపారవేత్తకు అప్పగించారు. 2023లోనూ బంగారం పూత మరమ్మత్తు బాధ్యతను ఉన్నికృష్ణన్ పొట్టి అనే వ్యాపారవేత్తకు అప్పగించారు.

# డాక్టర్లు, లాయర్లుతో జనసురాజ్ జాబితా

పాట్నా, అక్టోబరు 11, బిహార్ దంగల్ మొదలైంది. రెండు విడతల్లో నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అధికార జేడీఎస్, బీజేపీ, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్(ఆర్జేడీ, కాంగ్రెస్ తదితరపార్టీలు) నువ్వా నేనా అన్నట్లు పోటీకి సిద్ధమవుతున్నాయి. ఓపీనియన్ పోల్స్ ఇరు పార్టీల మధ్య గట్టి పోటీ ఉంటుందని తెలిపాయి. ఈ నేపథ్యంలో పీకే(ప్రశాంత్ కిశోర్) పార్టీ జన్ సురాజ్ కీలకం కాబోతోంది. 10 శాతం ఓట్లు పొందే అవకాశం ఉందని ఒపీనియన్ పోల్స్ తెలిపాయి. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ బలమైన అభ్యర్థులను బరిలో దించుతున్నారు.2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం జాతీయ స్థాయిలో ప్రధాన పార్టీల మధ్య సీట్ల పంచాయితీపై ఇంకా తుది ఒప్పందం కుదరలేదు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ, కాంగ్రెస్ నాయకత్వంలోని మహా ఘట్‌బంధన్ కూటముల్లో సీట్ల పంపిణీని చర్చిస్తూ తీవ్ర సమరసతలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా, చిరాగ్ పాశ్వాన్ నాయకత్వంలోని ఎల్.జె.పీ, జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హెచ్.ఏఎం పార్టీల డిమాండ్లు బీజేపీతో చర్చలను క్లిష్టతరం చేశారు. మహా ఘట్‌బంధన్‌లోనూ ఇదే పరిస్థితి.జన్ సురాజ్ పార్టీ కొత్త దిశప్రశాంత్ కిశోర్ ఏర్పాటు చేసిన జన్ సురాజ్ పార్టీ తొలి జాబితాలో బీసీలు, మైనారిటీ వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చింది. 16% ముస్లింలు, 17% అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన అభ్యర్థుల్లతో, పార్టీ క్లీన్ ఇమేజ్, అవినీతినేని పోరాట శాంప్రదాయాన్ని ఆకర్షిస్తోంది. విద్యావేత్తలు, మాజీ అధికారులు పార్టీలో పోటీ చేసి సామాజిక న్యాయార్థం ప్రతిబింబించే ప్రయత్నం చూపించారు.ప్రముఖ అభ్యర్థులు? కేసీ.సిన్హా: ప్రముఖ గణిత శాస్త్రవేత్త, పట్నా విశ్వవిద్యాలయం వైస్?ఛాన్సలర్ (సీనియర్ విద్యా నిపుణుడు)? వైబీ.గిరి: పట్నా హైకోర్టు సీనియర్ న్యాయవాది, భారత అదనపు సొలిసిటర్ జనరల్? డాక్టర్ అమిత్ కుమార్ దాస్: పట్నా మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థి, గ్రామీణ ఆరోగ్య సేవా కార్యక్రమ కారులుజన్ సురాజ్ పార్టీలో ఆయన వర్గీయ పోటీపై ప్రశాంత్ కిశోర్ సొంతంగా పోటీ చేయబోతాడా అని ఉత్కంఠ నెలకొంది. రాఘోపూర్, తేజస్వి యాదవ్ స్థలాలపై ఆయన పోటీ చేయవచ్చు అనే అంచనాలు ఉన్నాయి. కర్గహర్ నుంచి ఆయన బలమైన అభ్యర్థి రితేష్ రంజన్ (పాండే) పోటీ చేస్తోందని తెలుస్తోంది.? ప్రధాన పార్టీల మధ్య సీట్ల పంచాయితీ ఒప్పందం తేలికపాటే కాదని నిపుణులు చెప్తున్నారు? జన్ సురాజ్ పార్టీలో క్లీన్ ఇమేజ్ ఉన్న అభ్యర్థుల పోటీ ప్రజల ఆసక్తిని పెంచుతోంది? మైనారిటీ, బీసీ వోటర్ల మద్దతు శ్రేణి వైపు తెలంగాణ రాజకీయాలు కీలక ఫలితాన్ని ఖరారుచేస్తున్నాయిఈ ఎన్నికల విషయంలో సీట్ల పంచాయితీ, అభ్యర్థుల వ్యక్తిగత ప్రాధాన్యత, మైనారిటీ ఓట్ల ప్రాదాన్యం తదితర అంశాల మేళవింపు ఫలితాలకు మునుపటిలా ఆసక్తిని పెంచుతోంది.

# హాట్ స్పాట్ గా ఉపఎన్నిక

హైదరాబాద్, అక్టోబరు 11, తెలంగాణ రాజధాని విశ్వనగరం హైదరాబాద్‌లోని కీలకమైన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక రాజకీయంగా హాట్‌స్పాట్‌గా మారింది. సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. తన ఖాతాలో వేసుకోవాలని అధికార కాంగ్రెస్ తహతహలాడుతోంది. రాజాసింగ్ పార్టీని వీడిన నేపథ్యంలో జూబ్లీ హిల్స్‌లో కాషాయ జెండ ఎగరేసి తెలంగాణలో బీజేపీ బలంగా ఉందని నిరూపించాలని కమలనాథులు ఉబలాటపడుతున్నారు. గెలుపు కోసం సర్వం సిద్ధం చేసుకున్నారు. వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నారు. రాబోయే నవంబర్ 11 పోలింగ్‌తో ఈ పోరు ఒకే నియోజకవర్గం వరకే కాక, నగర రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపనుంది.మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానాన్ని దక్కించుకోవటానికి బీఆర్ఎస్ ఆయన భార్య సునీతను బరిలోకి దింపింది. కుటుంబ వారసత్వం, సానుభూతి ఓట్లు బలంగా ఉన్నప్పటికీ అనుభవలేమి, ప్రతిపక్ష రాజకీయాల్లో ఆడ్వాంటేజ్ సృష్టించుకోవడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. పార్టీ అగ్రనేతల మద్దతుతో ఈ సీటు నిలబెట్టుకోవడం బీఆర్ఎస్‌కు ప్రాణాధారమవుతుంది.ఇక అధికార కాంగ్రెస్ అధికార బలంతోపాటు బీసీ కమ్యూనిటీకి చెందిన స్థానిక నేత నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ఎంపికచేసింది. స్థానిక అనుబంధాలను సద్వినియోగం చేసుకునే వ్యూహం ఎంచుకుంది. ఆయన తండ్రి శ్రీశైలం యాదవ్‌కు ఉన్న పాత రాజకీయ బలం కూడా అదనపు మద్దతు ఇవ్వవచ్చు. అయితే పాత కాంగ్రెస్ వర్గాలు, పీజేఆర్ అభిమానులు ఇప్పుడు ఎటు మళుతారన్నది కీలకం.

అభ్యర్థి వేటలో బీజేపీ..

ఇక 2023 ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన దీపక్‌రెడ్డికి మరో ఛాన్స్ ఇవ్వాలా లేక కొత్త అభ్యర్థిని ఎంపిక చేయాలా అనే విషయంలో బీజేపీ ఉంది. ఈ ప్రాంతంలో ఆంధ్రా సెటిలర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం, ఏపీ టీడీపీతో వివాదరహిత సంబంధాలు ఉండటం బీజేపీకి బలాన్నిస్తుందని భావిస్తున్నారు. అయితే సుమారు 1.4




లక్షల మైనారిటీ ఓటర్ల ప్రాధాన్యం, వారి ఓటు విభజన లేదా సమీకరణ బీజేపీ గెలుపు సమీకరణాన్ని ప్రభావితం చేసే అంశం.

ఫలితంపై ప్రభావం చూపే కీలక అంశాలు

మైనారిటీ ఓటు ఎటు ఒక్కటవుతుందో

సానుభూతి తరహా ఓటు ఎంతవరకు బీఆర్ఎస్‌కు ఉపయోగపడుతుందో

స్థానిక బీసీ అభ్యర్థి ప్రభావం కాగ్రెస్‌కు ఎంత బలాన్నిస్తుందో

బీజేపీ టికెట్ ఎంపిక, ఆంధ్రా సెటిలర్ మరియు హిందూ ఓటు బేస్ సమీకరణ

గత ఎన్నికల ఫలితాలు ఇలా..

2023 ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ (బీఆర్ఎస్) 80,549 ఓట్లు గెలిచి, కాంగ్రెస్ అభ్యర్థి మోహమ్మద్ అజరుద్దీన్ 64,212 ఓట్లు పొందారు. బీజేపీ దీపక్ రెడ్డి 25,866 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ నియోజకవర్గంలో సుమారు 3.85 లక్షల మంది ఓటర్లు ఉండగా, మైనారిటీల సంఖ్య 1.20 లక్షలకి పైగా ఉంది. ఈ మైనారిటీ ఓటర్లు ఏ పార్టీకి వస్తే ఫలితం ఆ ఆర్టీకే అనుకూలంగా ఉంటుంది.

బీఆర్ఎస్ సునీత ఆధారంగా సానుభూతి ఓట్లు ఆశించగా, అనుభవ లేమితో కూడిన సవాళ్లు ఎదుర్కొంటోంది

కాంగ్రెస్ నవీన్ యాదవ్ స్థానిక ఉద్యమానికి బలం ఇచ్చే ప్రయత్నంలో ఉంది

బీజేపీ అభ్యర్థి ఎంపిక వేగంగా చేయకపోవడం, మైనారిటీ ఓట్ల విభజన సమస్యలు తదితర అంశాలు దృష్టిలో ఉన్నాయి.

# పత్తి, కంది మధ్య గంజాయి సాగు

ఆదిలాబాద్, అక్టోబరు 11, ఆదిలాబాద్ జిల్లాలోని ఓ గ్రామంలో భారీగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పత్తి, కంది పంటల మధ్య అంతర పంటగా సాగు చేస్తున్న 160 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ. 16 లక్షలు. ఈ కేసులో నిందితుడు మిశ్రమ్ భుజంగరావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి సాగు చేసేవారికి ప్రభుత్వ పథకాలు నిలిపివేయడానికి కలెక్టర్‌కు నివేదికలు పంపనున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో గంజాయి అక్రమ సాగుపై పోలీసు యంత్రాంగం తన దాడులను ముమ్మరం చేసింది. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. ఆదిలాబాద్ రూరల్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో భారీ మొత్తంలో గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి.ఆదిలాబాద్ గ్రామీణ మండలం, అశోద గ్రామంలో గంజాయిని పెంచుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు.. రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ నేతృత్వంలో పోలీసు బృందం పంట పొలాలపై ఆకస్మిక దాడులు నిర్వహించింది. నిందితుడు తన పత్తి, కంది పంటల మధ్యలో అంతర పంటగా చట్టవిరుద్ధంగా గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు పోలీసులు గుర్తించారు.వివిధ ఎత్తుల్లో (మూడు నుంచి ఏడు అడుగుల వరకు) ఉన్న మొత్తం 160 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి వెల్లడించిన ప్రకారం.. వీటి బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ. 16 లక్షలు వరకు ఉంటుంది. ఈ కేసులో మిశ్రమ్ భుజంగరావు (20) అనే అశోధా గ్రామం నివాసిని నిందితుడిగా గుర్తించిన పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల సాగు, రవాణా, వ్యాపారం అనేది జిల్లాలో ఉక్కు పాదంతో అణచివేస్తున్నామని డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. గంజాయి పండించినా.. రవాణా చేసినా, లేదా సేవించినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కేసులో విభిన్న చట్టాల ప్రకారం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఇంతేకాకుండా.. గంజాయి సాగు చేస్తున్న వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా నిరోధించేందుకు జిల్లా కలెక్టర్ కు నివేదికలు పంపనున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ భారీ గంజాయి మొక్కల పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన రూరల్ సీఐ కె ఫణిధర్, ఎస్సై విష్ణువర్ధన్.. ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే.. వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు యంత్రాంగం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోంది. అక్రమ గంజాయి సాగు, రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి, కఠినమైన చర్యలు అమలు చేస్తోంది.డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక వ్యవస్థ 'ఈగల్'..తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ సమస్యను మూలాల నుంచి పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ఫోర్స్మెంట్ అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో గంజాయి మొక్కల సాగును పూర్తిగా అరికట్టడం.. సరిహద్దుల గుండా జరిగే మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం ఈగల్ ముఖ్య ఉద్దేశం.

### అమెరికా కాల్పుల్లో మృతి చెందిన పోలే చంద్రశేఖర్

### మృతదేహానికి మంత్రుల నివాళి

హైదరాబాద్,ఇటీవల అమెరికాలో దుండగుడి కాల్పుల్లో దుర్మరణం పాలైన పోలే చంద్రశేఖర్ మృతదేహానికి శనివారం బీఎన్ రెడ్డి డివిజన్ టీచర్స్ కాలనీలోని ఆయన స్వగృహంలో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని, అధైర్య పడొద్దంటూ భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మృతుడి సోదరులకు అర్హతలకు అనుగుణంగా ప్రైవేట్ లో లేదా అవుట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కమలం కామ్...


హైదరాబాద్, అక్టోబరు 11, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ నెల 13న నోటిఫికేషన్ వెలువడుతుంది. కానీ? బీజేపీ ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. అసలా విషయంలో ఒక క్లారిటీ ఉందో లేదో కూడా బయటికి తెలియడం లేదు. అభ్యర్థి ఎంపిక కోసం ముగ్గురు నాయకులతో కమిటీ వేసి అభిప్రాయ సేకరణ కూడా చేసింది పార్టీ రాష్ట్ర నాయకత్వం. ఈ క్రమంలో? త్వరలోనే ముగ్గురు పేర్లతో రాష్ట్ర ఎన్నికల కమిటీ కేంద్ర పార్టీకి లిస్ట్ పంపబోతోందట. మరోవైపు ఈసారిపార్టీ టిక్కెట్ ఆశిస్తున్న వాళ్ళ లిస్ట్ చాంతాడంత ఉంది. ఇక్కడ విశేషం ఏంటంటే.. జూబ్లీహిల్స్ కమలం టిక్కెట్ ఆశిస్తున్న వారిలో పురుషుల కన్నా మహిళలే ఎక్కువగా ఉన్నారు. వాళ్ళలో కొందరైతే గట్టిగానే ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం రేస్‌లో అరడజన్‌కు పైగా మహిళా నేతల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన జూటూరు కీర్తి రెడ్డి ఈసారి నాకో ఛాన్స్ అంటున్నారట. అందుకు తగ్గట్టే? ఆమె నియోజకవర్గంలో ఎప్పటి నుంచో తిరుగుతున్నారు కూడా. బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ వీరపనేని పద్మ కూడా సీటు ట్రయల్స్‌లో ఉన్నారు. తనకు సామాజికవర్గం కలిసి వస్తుందని నమ్మకంగా ఉన్నారట ఆమె.ఇక మరో మహిళా నేత ఆకుల విజయ కూడా టికెట్ కోసం గట్టి ప్రయత్నాలే చేసుకుంటున్నట్టు సమాచారం. పార్టీకి చెందిన కొందరు పెద్ద నేతలతో కూడా రికమండ్ చేయించుకుంటున్నారట ఆమె. ఆ నేతలు అభిప్రాయ సేకరణ కమిటీ ముందు తమ మనసులో మాట చెప్పేసినట్టు తెలుస్తోంది. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి పోటీచేసి ఓడిపోయిన మాధవీలత కూడా టికెట్ రేస్‌లోకి వచ్చేశారట. ఆమె తనకున్న పరిచయాలతో ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి పార్టీ శ్రేణులు. రీసెంట్‌గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును కలిశారు జయసుధ. దీంతో ఆమె పేరు కూడా జూబ్లీ హిల్స్ అభ్యర్థిగా తెరపైకి వచ్చింది.ఇక బండారు దత్తాత్రేయ కూతురు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయ లక్ష్మి పేరు కూడా వినిపిస్తోంది. విజయలక్ష్మి పేరు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ వినిపించింది? సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏదో ఒక సీట్ నుండి ఆమె పోటీ చేయవచ్చన్న ప్రచారం జరిగినా? సాధ్యపడలేదు. ఇక గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక రెడ్డి కూడా పార్టీ అడిగితే? పోటీకి సిద్ధమని అంటున్నారట. ఈ రకంగా జూబ్లీహిల్స్ కోసం తెలంగాణ బీజేపీలో మహిళా నేతలు మేమంటే మేమంటూ పోటీలు పడుతున్నారు. ఎవరికంటే ఏం తక్కువ కాదంటూ? సీరియస్ ట్రల్స్‌లో ఉన్నారట. దీంతో పార్టీ అధిష్టానం ఎవరివైపు మొగ్గుకతుందన్న ఉత్కంఠ పెరుగుతోంది.

### తెలంగాణలో మరో టెట్ నోటిఫికేషన్

హైదరాబాద్, అక్టోబరు 11, తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చే నెల లో విడుదల కానుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పు కారణంగా.. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న ఉపాధ్యాయులు (ఇన్-సర్వీస్ టీచర్లు) కూడా టెట్‌లో అర్హత సాధించడం తప్పనిసరి కానుంది. ప్రమోషన్స్‌కు కూడా టెట్ అర్హతను విధిగా చేయాలని విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 45 వేల మందికి పైగా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు ఈ టెట్ పరీక్ష రాయడానికి సమాయత్తం అవుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ నవంబర్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన కీలకమైన తీర్పు నేపథ్యంలో ఈసారి టెట్ నిర్వహణకు సంబంధించిన జీవోలో ముఖ్యమైన మార్పులు చేయనున్నారు. ఈ పరీక్ష నిర్వహణకు విద్యా శాఖాధికారులు సన్నాహాలు చేస్తున్నారు.గతంలో 2011 సంవత్సరం తర్వాత ఉద్యోగంలో చేరే వారికి మాత్రమే టెట్ అర్హత తప్పనిసరి అనే నిబంధన ఉండేది. కానీ.. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో ఈ నియమం మారింది. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న ఉపాధ్యాయులు (ఇన్-సర్వీస్ టీచర్స్) కూడా టెట్‌లో అర్హత సాధించడం తప్పనిసరి కానుంది. న్యాయస్థానం ఆదేశాల మేరకు.. ప్రస్తుతం ఉన్న టెట్ జీవోలో సవరణలు చేయాల్సి ఉంది. ఉద్యోగ ప్రమోషన్లకు కూడా టెట్ అర్హత విధిగా ఉండాలనే అంశాలను కొత్త జీవోలో పొందుపరచాలని పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది.ఈ మార్పుల కారణంగా.. ప్రమోషన్స్ కోసం పోటీ పడే ఉపాధ్యాయులు సహా సుమారు 45 వేల మందికి పైగా ఇన్-సర్వీస్ టీచర్లు రాబోయే రెండేళ్లలో టెట్‌లో తప్పనిసరిగా క్వాలిఫై కావాల్సి ఉంటుంది. ప్రమోషన్లకు దరఖాస్తు చేసుకునే వారిని కలిపితే ఈ సంఖ్య 60 వేల వరకు చేరే అవకాశం ఉంది. వీరంతా రాబోయే పరీక్షకు సమాయత్తం అవుతున్నారు.గతంలో టీఆర్ఎస్ పాలనలో పదేళ్లలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ జరిగింది. వాస్తవానికి.. నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం రెండు సార్లు ఈ పరీక్షను నిర్వహించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత.. సీఎం రేవంత్ రెడ్డి ఏటా రెండు సార్లు విధిగా టెట్ నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.పాఠశాల విద్యాశాఖ ఈ సంవత్సరం ఇప్పటికే రెండు సార్లు టెట్ నిర్వహించగా.. తాజాగా వచ్చే నెలలో నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించింది.

# కాంగ్రెస్ లో మొదలైన కలకలం

హైదరాబాద్, అక్టోబరు 11, కయ్యాలకు కేరాఫ్‌గా నిలిచే కాంగ్రెస్‌లో అసలు కథ ఇప్పుడే మొదలైంది. జూబ్లీహిల్స్ ఉప సమరం వేళ? అభ్యర్థిని ప్రకటించేదాకా ఒక ఎత్తు.. అభ్యర్థిని ప్రకటించాక మరో ఎత్తన్నట్టు.. ఉడుకు పుట్టించే సిసలైన ఎలక్షన్ ఎపిసోడ్ ఇప్పుడే షురూ అయింది. అధికార పార్టీగా ప్రత్యర్థుల కన్నా ముందుండాల్సిన పార్టీని? ఈ కలహాలు వెనక్కి లాగుతాయా? అంతా సెట్‌రైట్ చేసేందుకు హైకమాండ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించి.. ముందుకు నడిపిస్తాయా? ఇప్పుడే హాట్ టాపిక్‌గా మారింది.స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడటంతో.. ఇప్పుడు అందరి దృష్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికవైపు మళ్లింది. బస్తీమే సవాల్ అన్నట్టుగా.. ప్రధాన పార్టీలన్నీ పోటాపోటీగా ఉపసమరానికి సన్నద్ధమవుతున్నాయి. అయితే ఇక్కడ మాగంటి సునీత పేరు ప్రకటించి, అభ్యర్థి విషయంలో బీఆర్ఎస్ ఒకడుగు ముందుండగా.. కాస్త లేటైనా మల్లగుల్లాలు పడి నవీన్ యాదవ్‌ను క్యాండిడేట్‌గా కన్ఫామ్ చేసింది కాంగ్రెస్ పార్టీ. ఇక, బీజేపీ సైతం అదే పనిలో బిజీగా ఉంది. ఏ క్షణమైనా.. తమ అభ్యర్థిని కన్ఫామ్ చేసేందుకు చర్చోపచర్చలు జరుపుతోంది. కాంగ్రెస్‌లో అప్పుడే కల్లోలం మొదలైపోయింది. అంతా సవ్యంగా ఉంటే అది కాంగ్రెస్ పార్టీ ఎందుకవుతుంది? అందుకే అసలు సిసలు జగడం ఇప్పుడే ముదిరినట్టు కనిపిస్తోంది. టిక్కెట్ విషయంలో ఆశలు పెట్టుకున్న నాయకుల సంఖ్య.. అంతకంతకూ పెరిగిపోవడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఎవరికివారు తమస్థాయిలో విశ్వప్రయత్నాలు చేసినా? చివరికి అవకాశం మాత్రం లోకల్ లీడర్ నవీన్ యాదవ్‌కు దక్కింది. దీంతో, ఒక్కసారిగా అసంతృప్తి భగ్గుమంది. అలకలు మొదలైపోయాయిఈ సీటు విషయంలో మొదట్నుంచీ పట్టుబడుతున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్.. తనకు అవకాశం ఇవ్వాల్సిందేనని పార్టీ పెద్దలకు తేల్చి చెప్పారు. అయితే, ఇప్పుడు తనను కాదని, ఏడాది కింద పార్టీలో చేరిన నవీన్‌యాదవ్‌కు టిక్కెట్ కన్ఫామ్ చేయడం? అంజన్‌కు ఆగ్రహం తెప్పించింది. దీంతో, రంగంలోకి దిగిన పార్టీ పెద్దలు? ఆయనను బుజ్జగించేపనిలో నిమగ్నమయ్యారు. మంత్రులు పొన్నం, వివేక్‌లతో పాటు.. ఇంచార్జ్ నటరాజన్ కూడా అంజన్ నివాసానికి వెళ్లి బతిమాలాల్సి వచ్చింది. తనను అవమానించారంటూ.. అంతెత్తున కోపంతో అంజన్ ఎగిరిపడ్డప్పటికీ, పార్టీ లైన్ దాటిపోనంటూ చెప్పడం కొసమెరుపు.జూబ్లీహిల్స్‌లో గల్లీ గల్లీకో లీడర్? ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి అభ్యర్థిగా ఊహించుకున్నారంటే




అతిశయోక్తి కాదు. రెహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, మరో బీసీ నేత మురళీగౌడ్, మరో మాజీ కార్పొరేటర్? ఇలా ఒక్కరేంటి, కండువా వేసుకున్నోడల్లా అభ్యర్థిగా ఫీలైపోయారు. ఆ స్థాయిలో బ్యానర్లు కట్టేసుకుని హడావుడి చేశారు. ఇప్పటికే ఇక్కడ గెలుపు బాధ్యతలను, ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్న మంత్రులు పొన్నం, వివేక్‌లకు? అలాంటి నాయకులను సముదాయించడమే పనిగా మారిపోయింది. వరసబెట్టి అందరి ఇళ్లకూ వెళ్తున్న మంత్రులు.. బాబూ గొడవలొద్దు.. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉందామంటూ అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఎలాగూ స్థానిక ఎన్నికలు కూడా లేవు కాబట్టి? ఇక మొత్తంగా జూబ్లీహిల్స్ బైపోల్ మీదే ఫోకస్ పెట్టి విజయం సాధించాలనుకుంటున్న అధికార కాంగ్రెస్‌కు? ఈ నేతల అసంతృప్తి తలనొప్పిగా మారేలా ఉంది. బుజ్జగింపులతో నేతలు అలకవీడినా అభ్యర్థి నవీన్ యాదవ్‌కు పూర్తిస్థాయిలో సహకరిస్తారా? అన్నదే అనుమానాలకు తావిస్తోంది. బీసీ కార్డును తెరమీదకు తీసుకొచ్చిన కాంగ్రెస్.. అందుకు తగ్గట్టే యాదవ వర్గానికి చెందిన అభ్యర్థిని నిలబెట్టింది.2014 అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ తరఫున పోటీ చేసి 41,656 ఓట్లు సాధించి రెండో స్థానంతో నిలిచిన నవీన్ యాదవ్.. 2018లో కేవలం 18,817 ఓట్లతో సరిపెట్టుకున్నారు. అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరినా అప్పుడు టిక్కెట్ దక్కలేదు. ఇప్పుడు మాగంటి మరణంతో వచ్చిన ఉప ఎన్నికల్లో.. అనూహ్యంగా దక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నారు. మరి, హేమాహేమీలను కాదని.. సీటు దక్కించుకున్న నవీన్ యాదవ్? అంత ఈజీగా విజయం సాధిస్తారా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.బీసీ కార్డు పరంగా చూసినా.. యాదవుల ఓట్లు జూబ్లీహిల్స్‌లో పదిహేనువేలకు మించిలేవు. ఃఖీూ కంచుకోటలా మారిన ఈ స్థానంలో.. మిగితా బీసీ వర్గాలన్నీ గంపగుత్తగా నవీన్ యాదవ్ వెంట నిలుస్తాయనీ చెప్పలేం. ఒకవేళ ఎంఐఎం మద్దతునిస్తుందనుకున్నా? లక్ష వరకూ ఉన్న ముస్లిం ఓట్లు.. పూర్తిస్థాయిలో టర్నవుతాయనీ బలంగా అంచనావేయలేని పరిస్థితి. ఓవైపు సింపతీ యాంగిల్‌లో మాగంటి కుటుంబం ఇప్పటికే జనంలోకి దూసుకెళ్తోంది. బీజేపీ సైతం టఫ్ ఫైట్ ఇచ్చేందుకు సై అంటోంది. ఈ ఈక్వేషన్స్ అన్నీ ఒకెత్తయితే.. కలహాల కాంగ్రెస్‌లో ఎన్నికలవేళ అంతా కలిసి పనిచేయడమన్నది మరో ఎత్తు. మరీ ఈ ఎత్తుల్ని నవీన్‌యాదవ్ ఎలా అధిగమిస్తారనేదే ఆసక్తికర అంశం.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్‌కు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శ




నిజాంపేట, అక్టోబర్ 11: ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి విజ్జయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగపూర్ గ్రామంలోని ఎర్రోళ్ల శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు.ఈ మేరకు ఎర్రోళ్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నందికంటి శ్రీధర్, ముషీరాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నాగేష్ ముదిరాజ్, కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందె కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు క్రమశిక్షణ అలవార్చుకోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత**

పెద్దపల్లి ,విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక క్రమశిక్షణ అలవరుచుకొని చదువులో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. అంతర్జా తీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. టెక్నాలజీ ని అందిపుచ్చుకొని మంచి చెడు తెలుసుకోవాలని, మహిళలపై సమాజంలో జరుగుతున్న అ న్యాయాలను ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. టీచర్లకు, తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు స్నేహపూర్వక సంబందాలు ఉండాలని బ్యాడ్ టచ్, గుడచ్ లపై ప్రతి ఒక్కరు తెలుసుకొని వారితో చర్చించాలన్నారు. స్త్రీలు కరాటే, మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం సాదించి ఎవరికి వారు స్వీయ నియంత్రణ టెక్నిక్స్ నేర్చుకోవాలని సూచించారు. అనంతరం జడ్జి స్వప్నారాణి మాట్లాడుతూ మొక్కుబడిగా కాకుండా తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా చదివి రాష్ట్రానికి, దేశానికి గర్వపడేలా పేరు ప్రఖ్యాతులు సాధించాలని తెలిపారు. సైబర్ క్రైం మోసాలు, డ్రగ్స్ తో జరిగే నష్టాలను వివరిస్తూ విద్యార్థులకు ఆపరేషన్ సింధూర్ లో మహిళల పాత్ర, దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్ము దేశ సేవలో మహిళల పాత్రలను గుర్తు చేసి ఉత్సాహం నింపారు. అనంత రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి విద్యార్థులు స్వయంగా గీసిన ఆమె రూపాన్ని జ్ఞాపికగా అందించడంతో జడ్జి సంతోషం తో పిల్లలను, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## లాహోర్‌లో పాలస్తీనా అనుకూల నిరసనలు.. పోలీసుల కాల్పుల్లో 11 మంది మృతి

గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికకు వ్యతిరేకంగా దాయాది పాకిస్థాన్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ఇస్లామిక్ సంస్థ తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ కార్యకర్తలు గురువారం నుంచి పాక్‌లోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. వారు చేస్తున్న ఆందోళనలను హింసాత్మక ఘర్షణలకు దారితీశాయి.నిరసనకారులు రాజధాని లాహోర్ లో పాలస్తీనా అనుకూల ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగానే రాజధాని వైపు కవాతు చేస్తుండగా భద్రతా దళాలు వారిని అడ్డుకునే ప్రయత్నం



చేశాయి. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. నిరసనకారులపై పంజాబ్ పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 11 మంది టీఎల్‌పీ కార్యకర్తలు మరణించగా.. సుమారు 50 మందికిపైగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రులకు తీసుకువెళ్తే వైద్యం చేయడానికి కూడా అక్కడి వైద్యులు నిరాకరించినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ‘ఈ అల్లర్లలో పంజాబ్ పోలీసులు 11 మంది కార్యకర్తలను హత్య చేశారు’ అని తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ చీఫ్ సాద్ రిజ్వీ ఆరోపించారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష

**మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి**

కరీంనగర్ ,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం జరిగింది ఈ సమావేశంలో సత్యప్రసన్న మాట్లాడుతూ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు అదేశానుప్రకారం దేశ వ్యాప్తంగా ఓటు చోరీ హస్తాక్షర సేకరణ కార్యక్రమం గ్రామాలలో పట్టణాలలో చేపట్టాలని కోరడం జరిగింది.అదేవిధంగా మహిళా కాంగ్రెస్సు బలోపేతం చేయాలని కోరుతూ రాబోవు స్థానిక ఎలక్షన్ లో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ మహిళలకు సముసిత స్థానం కల్పించడానికి సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను వాడకూడదని పేపర్ గ్లాస్ బదులుగా గాజు గ్లాస్ లు కాని స్టీల్ గ్లాసులు వాడాలని చెప్పారు.కొన్ని గాజు గ్లాసులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నకు అందజేయడం జరిగినది. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు వెన్నం రజిత,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు పద్మ,సుశీల,జిల్లా వైస్ ప్రెసిడెంట్లు హసీనా ,స్వరూప కరీంనగర్ జిల్లా మహిళా మండల పట్టణ అధ్యక్షులు పుష్పలత,పద్మ,స్వప్న,రాజేశ్వరి,రాధ,రజిత,మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రకం మోసం..రికార్డుల్లో కుబేరులు..

హైదరాబాద్, అక్టోబరు 11, మోసపోతున్న వారు ఉంటే.. మోసం చేసే వారి సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. ఇటీవల సైబర్ నేరగాళ్లు ఎలాగైనా ఇతరుల సొమ్ము కాజేయాలనే ఉద్దేశంతో వివిధ రకాల పన్నాగాలు వేస్తున్నారు. అందులో కొన్ని విజయవంతం అవుతాయి.. మరికొన్ని ఫెయిల్ అవుతాయి. అయితే ఇక్కడ వీటికి విభిన్నంగా డబ్బులను దోచుకునే ప్లాన్ వేశారు. ఎవరికీ అనుమానం రాకుండా.. కేంద్ర ప్రభుత్వాన్నే మోసం చేసే రేంజ్ కు వెళ్లిపోయారు. ఇంతకు ఏం జరిగింది..? వాళ్లు చేస్తున్న పని ఏంటి..?హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో కొత్త రకం మోసం వెలుగు చూస్తోంది. ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అడ్డా కూలీలు వంటి సామాన్య ప్రజలను కొందరు కేటుగాళ్లు తమ అక్రమ లావాదేవీలకు వాడుకుంటున్నారు. వీరికి తెలియకుండానే.. ఈ అమాయక ప్రజలు ఒక్కసారిగా రికార్డుల్లోకి కుబేరులుగా మారిపోతున్నారు. వీరి పేర్ల మీద బోగస్ కంపెనీలు సృష్టించి.. కోట్ల రూపాయల టర్నోవర్ జరిగినట్టు లెక్కలు చూపిస్తున్నారు. అసలు విషయం ఏమిటంటే.. ఈ మోసగాళ్లు పన్నులు ఎగ్గొట్టడానికి, జీఎస్టీ నుంచి ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ సబ్సిడీని అక్రమంగా పొందడానికి ఈ సామాన్యులను పావులుగా ఉపయోగిస్తున్నారు.ఈ మోసాలు ఎలా జరుగుతున్నాయంటే.. మోసగాళ్లు ముందుగా సామాన్యుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నారు. వ్యక్తిగత లోన్, హౌస్ లోన్లు బ్యాంక్ నుంచి ఇప్పిస్తామని.. స్వచ్ఛంద సంస్థల నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తామని నమ్మబలుకుతారు. దీని కోసం ఆ ఆటో డ్రైవర్లు, టీ కొట్టు నిర్వాహకులు, అడ్డా కూలీలు.. తమ ఆధార్, పాన్ కార్డు, ఓటర్ ఐడీల జిరాక్స్ కాపీలను ఇస్తారు.కీలకమైన విషయం ఏమిటంటే.. కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే జీఎస్టీ టిన్ నంబర్‌ను పొందే వెసులుబాటును ఈ కేటుగాళ్లు తమ నేరాలకు తెలివిగా వాడుకుంటున్నారు. ఆ పత్రాలను ఉపయోగించి బోగస్ సంస్థల పేరిట జీఎస్టీ రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. ఆ టిన్ నంబర్ల ద్వారా అసలు జరగని వ్యాపార లావాదేవీలు జరిగినట్లు నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి, వాటిని అడ్డుపెట్టుకుని కోట్ల రూపాయల ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ సబ్సిడీని దొంగిలిస్తున్నారు.ఈ మోసపోయిన అమాయకులకు తాము చేసిన వ్యాపారం గురించి గానీ.. కోట్ల టర్నోవర్ గురించి గానీ అసలు తెలియదు. ఎప్పుడైతే జీఎస్టీ అధికారులు ఇంటికొచ్చి.. వారి పేరిట వందల కోట్ల లావాదేవీలు జరిగాయని నోటీసులు ఇస్తారో.. అప్పుడే వారు ఉలిక్కిపడి తాము మోసపోయినట్లు తెలుసుకుంటున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో రుణం కోసం ప్రయత్నించిన ఒక ఆటో డ్రైవర్‌కు ఇలాగే రూ. 100 కోట్ల టర్నోవర్‌పై జీఎస్టీ నోటీస్ వచ్చింది. దీంతో తినడానికే సరిగ్గా తిండి లేక.. ఉండటానికి ఇల్లు లేని తమ జీవితం దుర్భరంగా ఉంటే.. ఇంత డబ్బు ఎక్కడి నుంచి వస్తుందని వారు బాధపడి, ఆ నోటీసులకు ఏం సమాధానం చెప్పాలో తెలియక పోలీసులు, లాయర్ల చుట్టూ తిరుగుతున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఈ ఏడాది 12 నుంచి 15 వరకు ఇలాంటి కేసులు నమోదయ్యాయి. ఇందులో కొన్ని ట్రేడింగ్ కంపెనీలు ఏపీ, మహారాష్ట్రల వ్యాపారులకు ముడి ఇనుము సరఫరా చేసినట్లు లెక్కలు చూపించి.. నకిలీ బిల్లులతో ఏకంగా రూ. 33 కోట్ల ఎఅ పొందారు. అందుకే పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మీరు ఈ మోసగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అందులో.. మీ ఆధార్, పాన్ వంటి ముఖ్యమైన పత్రాలను ఎవరికీ ఇవ్వకూడదు. రుణం తీసుకోవాలంటే నేరుగా బ్యాంకులను మాత్రమే సంప్రదించండి.ఏదైనా కంపెనీలో ఉద్యోగానికి లేదా మరేదైనా అవసరానికి మీ ఐడీ పత్రాలు అడిగితే.. ఆ సంస్థకు సరైన చిరునామా, ఫిజికల్ ఆఫీస్ ఉన్నాయా లేదా అని పరిశీలించండి. ఆన్‌లైన్‌లో కంపెనీ వివరాలు కనిపించకపోతే అది బోగస్ అయ్యే అవకాశం ఉంది. జీతం ఇవ్వడానికి ముందు డబ్బు కట్టమని అడగడం, లేదా అధిక ధర కలిగిన వస్తువులు కొని తిరిగి పంపమని అడగడం వంటివి జరిగితే అది మోసమే అని గుర్తించండి.

## ఎల్లుండి అభ్యర్థులను ప్రకటిస్తా.. ఆ రోజంతా జోర్దార్ ఉంటుంది : తేజ్‌ప్రతాప్ యాదవ్




బీహార్ లో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం మరింత ఊపందుకుంటున్నది. ప్రధాన పార్టీలతోపాటు చిన్నాచితకా పార్టీలు కూడా ఎన్నికల కోసం సన్నద్ధం కావడంలో బిజీబిజీగా ఉన్నాయి. ప్రధాన పార్టీలైతే ఏకంగా ప్రచారాలే మొదలుపెట్టాయి. ఈ క్రమంలో ఇటీవల ఆర్జేడీ నుంచి, లాలూ కుటుంబం నుంచి బహిష్కరణకు గురై, జన్‌శక్తి జనతాదళ్ పేరుతో కొత్త పార్టీని స్థాపించిన తేజ్ ప్రతాప్ యాదవ్ స్పందించారు.తాను స్థాపించిన జన్‌శక్తి జనతాదళ్ పార్టీకి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని తేజ్‌ప్రతాప్ యాదవ్ అన్నారు. ఎలాంటి ఆహ్వానం లేకున్నా చాలా మంది స్వచ్ఛందంగా వచ్చి తన పార్టీలో చేరుతున్నారని అన్నారు. తాను ఎల్లుండి (సోమవారం) జన్‌శక్తి జనతాదళ్ పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తానని, ఆ రోజంతా జోర్దార్‌గా ఉంటదని చెప్పారు. తాను మహువా నియోజకవర్గం నుంచి బరిలో దిగనున్నట్లు తెలిపారు.


## నాకు పోటీగా షాపు పెడతావా..

**నిన్ను చంపేస్తా లంకొడక అంటూ మంత్రి తుమ్మల అనుచరుడి వీరంగం..**

ఖమ్మం,ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అండ దండలతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు రౌడీ అవతారమెత్తాడు. ఖమ్మం నగరంలో తనకు పోటీగా క్రాకర్స్ షాపు పెట్టాడని యజమానిని బూతులు తిడుతూ దాడికి దిగాడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు లక్ష్మణ్. పాల్వంచ నుండి వచ్చి ఖమ్మంలో షాపు పెట్టినావు.. బ్రతకాలని లేదారా, లం×కొడకా.. అంటూ దాడికు దిగారు. లక్ష్మణ్ నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్గా పని చేస్తూ, క్రాకర్స్ బిజినెస్ లోకి దిగాడు. తనకు మంత్రుల అండ ఉందని, షాపు తొలగించక పోతే మనుషులను పంపించి చంపేస్తానని బెదిరింపులకు దిగాడు.

# రైతుల పక్షపాతి మోదీ

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**



కరీంనగర్ అక్టోబరు 11, 1.7 కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ధన్ ధాన్య క్రుషి యోజన అమలుకరీంనగర్ డెయిరీకి కేంద్రం నుండి అన్ని విధాలా సహకారం అందిస్తా.కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపేందుకు రాష్ట్ర ప్రభుత్వంలో కొందరు యత్నిస్తున్నారులక్షమంది పాడి రైతులతో నడుస్తున్న సంస్థ ఇది.డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపొద్దని కోరుతున్నాకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.రూ.90.70 కోట్ల నిధులతో నిర్మించిన ఆటోమెటిక్ పెరుగు కేంద్రాన్ని ప్రారంభించిన బండి సంజయ్.ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతుల పక్షపాతి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అంతర్జాతీయ మార్కెట్లో యూరియా ధరలు ఆకాశన్ని అంటుతున్నా ధరలు పెంచకుండా ఆ మొత్తాన్ని కేంద్రమే భరిస్తూ సబ్సిడీ ధరకే యూరియాను అందిస్తున్నారని తెలిపారు. దేశంలోని 1.7 కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఏటా రూ.24 వేల కోట్ల నిధులతో ధన్ ధాన్య క్రుషి యోజన పథకాన్ని నేటి నుండి అమలు చేస్తుండటం శుభ పరిణామమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి రూ.42 వేల కోట్ల విలువైన అనేక ప్రాజెక్టులను ప్రారంభించారు. దీంతోపాటు ప్రధానమంత్రి ధన ధాన్య క్రుషి యోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని కరీంనగర్ మిల్క్ డెయిరీ ప్లాంట్ వద్ద వీక్షించారు.అనంతరం కేంద్రం, జపాన్ ఇంటర్నేషనల్ సంస్థ జికా ఆర్థిక సహకారంతో రూ.90 కోట్ల 70 లక్షలకుపైగా నిధులతో నిర్మించిన ఆటోమెటిక్ కర్డ్ ప్లాంట్ ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే:ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో రూ.42 వేల కోట్ల విలువైన అనేక పథకాలను ప్రారంభించుకోవడం గొప్ప విషయం. ప్రధానమంత్రి ధన్ ధాన్య క్రుషి యోజన పథకాన్ని కూడా ఈరోజు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉంది. దేశంలోని 100 జిల్లాలను ఎంపిక చేసి 1 కోటి 70 లక్షల మంది రైతులను అన్ని విధాలా ఆదుకుని లాభాలు కలిగించేందుకే ఈ స్కీంను అమలు చేయడం ఆనందంగా ఉంది. అదే విధంగా తెలంగాణలో 4 జిల్లాల్లో గద్వాల్, నారాయణపేట, నాగర్ కర్నూలు, జనగాం, శనివారం నుండి అమలు.. 24 వేల కోట్ల చొప్పున 6 ఏండ్ల పాటు నిధుల కేటాయింపు.రాజేశ్వరరావు అంటే ఎవరూ గుర్తుపట్టరు. కానీ కరీంనగర్ డెయిరీ రాజేశ్వర్ రావు అంటే అందరికీ సుపరిచితులే. కరీంనగర్ డెయిరీని కష్టపడి ఈ స్థాయికి తీసుకురావడంవల్లే ఆయనకు ఆ పేరు వచ్చింది. కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కరీంనగర్ డెయిరీ, 27 ఏళ్ల చరిత్ర ఉంది.

## నారా లోకేశ్ మంత్రులకు క్లాస్



విజయవాడ, అక్టోబరు 11, మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులకు క్లాస్ పీకినట్లు తెలిసింది. మంత్రులు పట్టీపట్టనట్లు వ్యవహరంచడం పట్ల లోకేశ్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ సమావేశం అయిన వెంటనే హడావిడిగా నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్లారు. అయితే లోకేశ్ మాత్రం టీడీపీకి చెందిన మంత్రుల ఉదాసీన వైఖరిపట్ల సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ములకలచెరువు కల్తీ మద్యం కేసులో ప్రభుత్వం నిందితులందరినీ అరెస్ట్ చేసినప్పటికీ ప్రతిపక్ష వైసీపీ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రులు తగిన రీతిలో ఖండించలేకపోయారని లోకేశ్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అంతటా కల్తీ మద్యం సరఫరా అయినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నప్పటికీ మంత్రులు సరైన రీతిలో స్పందించలేదని ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎవరి శాఖకు సంబంధించిన వ్యవహారాన్ని వారు ఖండిస్తారనుకోవడం పొరపాటని, మంత్రులు తమ జిల్లాలకు వెళ్లి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జరుగుతున్న దుష్ప్రచారాన్ని వెల్లడించి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. జిల్లాలకు వెళ్లినా తమకు సంబంధం లేదని వ్యవహరించడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశముందని కూడా మంత్రులను లో?కేశ్ హెచ్చరించినట్లు తెలిసింది. ప్రతిదీ స్క్రిప్ట్ ప్రకారం వెళ్లాలంటే ఎలా? కొందరు మంత్రులను నిలదీసినట్లు సమాచారం. కల్తీ మద్యం కేసులో ఉన్నది తెలుగుదేశం పార్టీ వాళ్లని తెలిసి వెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామని, అదే సమయంలో తమ హయాంలోనే ఈ కల్తీ మద్యం బయట పడిన విషయాన్ని సమర్థవంతంగా ప్రజలకు తెలియజెప్పడంలో మంత్రులు ఫెయిల్యూర్ స్పష్టంగా కనిపిస్తుందని నారా లోకేశ్ అన్నట్లు తెలిసింది. తమకు ఎందుకులే అని పట్టీపట్టనట్లు ఉంటే ప్రభుత్వానికే కాకుండా, పార్టీకి కూడా చెడ్డపేరు వస్తుందని, ప్రతిపక్ష వైసీపీ దానిని అడ్వాంటేజీగా తీసుకుని జనంలోకి బాగా తీసుకెళ్లగలిగిందని కూడా లోకేశ్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. చంద్రబాబు ఎన్ని సార్లు హెచ్చరించినా ఇంకా మార్పులు లేకపోతే ఎలా అని కొందరిని నేరుగానే ప్రశ్నించారని చెబుతున్నారు. మొత్తం మీద నారా లోకేశ్ మంత్రుల వ్యవహారశైలిపై నారాజ్ అయినట్లు చెబుతున్నారు. మరొకవైపు చిత్తూరు జిల్లాటీడీపీ నేతలు కూడా స్పందించపోవడంపై నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం.

## లీడర్లు సరే... కేడర్ సంగతేంటీ

విజయవాడ అక్టోబరు 11, ఇటీవలి రోజులలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు టీడీపీ , జనసేన పార్టీల మధ్య సంబంధాలపై చర్చనీయాంసంగా మారాయి. ముఖ్యంగా అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య స్వల్ప ఉద్రిక్తతకు దారి తీశాయి. ఈ సంఘటనలతో క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, సోషల్ మీడియాలో దూషణలకు దిగడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. అయితే ఈ ఉద్రిక్తతలు పైస్థాయిలో అంతగా ప్రభావం చూపలేదని చెప్పాలి.అయితే అగ్రనేతల స్థాయిలో మాత్రం సమన్వయం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగాలేదని తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లి దాదాపు నలభై నిమిషాలు సమావేశం కావడం, చర్చలు జరపడం రెండు పార్టీల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని చూపించింది. దీంతో తాత్కాలికంగా ఉన్న ఉద్రిక్తతలు చల్లారినట్లు కనిపించాయి. పై స్థాయిలో ఇద్దరు నాయకులు పరస్పర గౌరవం, అవగాహనతో ముందుకు సాగుతున్నారు.విజయవాడ లో జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో" అనే కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇద్దరూ పాల్గొని ఒకే వేదికపై కనిపించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించడం, ఆయన సారథ్యంలో రాష్ట్రం ముందుకు సాగుతోందని చెప్పడం కూడా రెండు పార్టీల మధ్య ఉన్న అనుబంధాన్ని బలపరిచింది. దీని ద్వారా అగ్ర నాయకుల మధ్య పెద్ద విభేదాలు లేవని స్పష్టమవుతోంది.అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు మద్దతుగా నిలిచిన టీడీపీ నాయకులు, దానికి వ్యతిరేకంగా స్పందించిన జనసేన నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. చిరంజీవి పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తప్పు అంటున్న జనసేన నాయకులు ఎక్కువగా ఉన్నారు. ఈ కారణంగా కొన్ని నియోజకవర్గాల్లో రెండు పార్టీల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే నష్టం క్షేత్రస్థాయి నాయకులకే జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇక రాబోయే ఎన్నికల దృష్ట్యా రెండు పార్టీలూ తమ బలం పెంపుపై దృష్టి సారిస్తున్నాయి. జనసేన పార్టీ నూతన నాయకులను ముందుకు తెచ్చే ప్రయత్నంలో ఉండగా, టీడీపీ మాత్రం ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేయాలని చూస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ అంతర్గత విభేదాలు కొంతమంది స్థానిక నాయకులకు ఇబ్బందులు తెచ్చే అవకాశం ఉంది. అగ్ర నాయకులు పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్న సమయంలో, క్షేత్రస్థాయి నాయకులు కూడా అదే మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే పార్టీ బలహీనపడడమే కాకుండా, వారి రాజకీయ భవిష్యత్తుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.

జనసేన | తెలుగుదేశం పార్టీ

# మోహన్ బాబు స్టోరీలో అదే నీతా

## కర్మ రిటర్న్స్



తిరుపతి, అక్టోబరు 11, కర్మ రిటర్న్స్ అన్న సిద్ధాంతం సినీ నటుడు మోహన్‌బాబుకు అతికినట్టు సరిపోతుందన్న అభిప్రాయం బలపడుతోంది వివిధ వర్గాల్లో. బాబూ? మోహన్ బాబూ రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవయ్యా?. ఇక కాస్కో అని ఏపీ ప్రభుత్వ పెద్దలు కూడా సంకేతాలు పంపుతున్నట్టు అంచనా వేస్తున్నారు తాజా పరిస్థితుల్ని దగ్గరగా గమనిస్తున్న వాళ్ళు. ఇక అసలు విషయానికొస్తే?.. దాదాపు దశాబ్దానికి పైగా టీడీపీ అధినేత చంద్రబాబు, మోహన్ బాబు మధ్య మాటల్లేవ్. గతంలో తెలుగుదేశం పార్టీకి సొంత మనిషిలా ఉండే మోహన్ బాబు?ఆ తర్వాత రకరకాల కారణాలతో దూరమై చాలా కాలంగా పార్టీతో, చంద్రబాబుతో విభేదిస్తున్నారు. ఆ క్రమంలోనే? 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీకి జై కొట్టారాయన. అదే ఊపులో అప్పుడు సీఎం చంద్రబాబును గట్టిగా టార్గెట్ చేశారు.ఇంకా చెప్పాలంటేనాడు టీడీపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేశారన్నది ఎక్కువ మంది అభిప్రాయం. కానీ? వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీతో కూడా టచ్ మీ నాట్ అన్నట్లుగానే ఉన్నారు. అందుకు కారణాలు కూడా చాలానే ఉన్నాయట. తాను కోరుకున్న ఫ్యాన్ పార్టీ అధికారంలోకి రాగానే టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ సీటు ఆశించారట మోహన్‌బాబు. ఆ రెండూ కాకున్నా? చివరికి ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి అయినా కావాలని తెగ ఆరాటపడ్డారట అప్పట్లో. కానీ? నో యూజ్. ఏ పదవీ దక్కలేదు. పైగా అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ బకాయిల కోసమైతే? తాను విద్యార్థులతో కలిసి రోడ్డెక్కారో? ఆ బకాయిల్ని కూడా పూర్తి స్థాయిలో ఇప్పించుకోలేక ఛీ ఇదా నా పరిస్థితి అంటూ చతికిలపడ్డారట పెదరాయుడు. జగన్ దగ్గర నా పరపతి అరచేతి మందాన ఉందని గొప్పలకు పోయిన మోహన్‌బాబుకు చివరికి తత్వం బోధపడి మెల్లిగా బీజేపీకి దగ్గరైనట్టు చెప్పుకుంటారు. తన విద్యా సంస్థలకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో 2019 ఎన్నికలకు ముందు మోహన్ బాబు చేసిన హంగామా అంతా ఇంతా కాదు.నాటి టీడీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ?.విద్యార్థులతో కలిసి నడి రోడ్డు మీద కూర్చుని మోహన్‌బాబు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఆ విషయాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుని ఫైరైపోతుంటారు తమ్ముళ్ళు. ఆ ఎపిసోడ్‌లో ప్రతిపక్షంగా వైసీపీ చేసిన హడావిడికంటే?మోహన్‌బాబే చాలా ఎక్కువ చేశారన్న అభిప్రాయం ఇప్పటికీ బలంగా ఉందట ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం కేడర్‌లో. అందుకే ప్రస్తుతం ఆయన తమ మిత్రపక్షం బీజేపీకి దగ్గరైనా? సంబంధంలేని వ్యక్తిగానే చూస్తుంటారు. అదే సమయంలో మోహన్‌బాబు విషయంలో సీఎం చంద్రబాబు మెతక వైఖరి అవలంభిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసే టీడీపీ లీడర్స్‌కు కూడా కొదవ లేదు. చంద్రబాబు వైఖరి వల్లే? ఛాన్స్ దొరికినప్పుడల్లా మోహన్ బాబు టీడీపీ మీద విషం చిమ్ముతూ ఉంటారని బహిరంగంగానే విమర్శిస్తుంటారు తమ్ముళ్ళు. కానీ? అదంతా పాత లెక్క అని చెబుతున్నాయట తాజా పరిణామాలు. పెదరాయుడికి ఊహించని షాక్ ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. ఇది చూసిన కొందరు టీడీపీ కార్యకర్తలు అవునా? నిజమా? అని ముక్కున వేలేసుకుంటుంటే? ఇంకొందరు మాత్రం ఓ అడుగు ముందుకేసి ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అంటూ సినిమా డైలాగ్స్ చెప్పేస్తున్నారటగతంలో ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ కోసం రోడ్డెక్కి చంద్రబాబు, టీడీపీ మీద పెద్ద ఎత్తున విమర్శలు చేశారో? అవే నిధులు, కాలేజ్ ఫీజుల మళ్ళింపు వ్యవహారంలో ఇప్పుడు మోహన్‌బాబు ఇరుక్కోవడం చూసి కర్మ రిటర్న్స్ అంటే ఇదేనంటూ కామెంట్స్ చేస్తున్నారు టీడీపీ కార్యకర్తలు. మోహన్‌బాబు యూనివర్శిటీలో తమ దగ్గర అడ్డగోలుగా డబ్బులు పిండుకుంటున్నారంటూ.. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశించింది ఉన్నత విద్యామండలి. విచారణ తర్వాత కాలేజీ మూసివేత, 15 లక్షల రూపాయల ఫైన్ తో పాటు విద్యార్థుల నుంచి వసూలు చేసిన అదనపు సొమ్ము 26 కోట్ల రూపాయలను 15 రోజుల లోపు తిరిగి చెల్లించాలని చెప్పడం మోహన్‌బాబు ఊహించని షాకేనంటున్నారు. దీంతో అవాక్కయిన టీడీపీ కేడర్? ఇది నిజంగా మన ప్రభుత్వమేనా? అలాంటి చర్యలకు ఆదేశించింది నిజమేనా అంటూ తమను తాము గిల్లి చూసుకుంటున్నారట.కొద్దిమంది చిత్తూరు జిల్లా సీనియర్స్ అయితే? ఈ విషయంలో చంద్రబాబు ప్రమేయం పెద్దగా ఉండకపోవచ్చని, అంతకు మించి లోకేష్ పూనుకుని గట్టిగా వ్యవహరించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. తప్పును తప్పు అని చెప్పడానికి కూడా భయపడాల్సిన అవసరం లేదని, లోకేష్ ఆదేశాలతోనే ఉన్నత విద్యా మండలి స్వేచ్ఛగా విచారణ జరిపి ఈ తరహాలో కఠిన నిర్ణయం తీసుకుందన్న అభిప్రాయం ఉంది సీనియర్స్‌లో. మోహన్ బాబు గతంలో ఎలా వ్యవహరించాడో? అందరికీ తెలుసు కాబట్టే?. లోకేష్ తండ్రిలా కాకుండా ?. ఛాన్స్ దొరికింది కాబట్టి ఓ ఆటాడేసుకుంటున్నారన్న చర్చ గట్టిగా జరుగుతోంది జిల్లాలోదానికి తోడు మోహన్ బాబు రెండో కుమారుడు మంచు మనోజ్ సైతం నేరుగా లోకేష్‌ను పలుమార్లు కలసి తనతో నాన్న, అన్న ఎలా వ్యవహరించారో వివరించారట. కారణాలు ఏవైనాగానీ?. మోహన్‌బాబు విషయంలో చంద్రబాబులాగా కాకుండా?. లోకేష్ గట్టిగా నిర్ణయాలు తీసుకున్నారంటూ? ఉమ్మడి చిత్తూరు టీడీపీ కేడర్ ఖుషీగా ఉన్నట్టు సమాచారం. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా చర్చకు పెట్టేస్తున్నారు. మన్తో ఎంటర్‌టైన్‌మెంట్ మామూలుగా ఉండదు మరి అంటున్నారు టీడీపీ లీడర్స్. చినబాబు యాక్షన్‌కు పెదరాయుడు రియాక్షన్ ఎలా ఉంటుందోనని ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీవర్గాలు.

# జగన్ పోరాటం పై ప్రజా స్పందన ఎలా ఉందో?

విశాఖపట్టణం అక్టోబరు 11, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నంలో చేసిన పర్యటన ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదు అని వ్యతిరేకత వ్యక్తం చేయడం, దీర్ఘకాలిక ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చుడం ప్రధానాంశంగా నిలిచింది. అయితే, ఈ పర్యటన నిజంగా రాజకీయంగా ఎంత ప్రభావం చూపిందో అంచనా వేయడం కష్టం.జగన్ పర్యటనలకు తరచుగా పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారు, కానీ జనమద్దతు నిజానికి ఎంతవరకు ఉందో చెప్పడం అసాధ్యం. గత 15 ఏళ్లుగా ఆయన పర్యటనలకు జన సమూహం వస్తూ ఉంటే, ఆ మద్దతు రాజకీయంగా ఎంత ప్రభావం చూపిందో స్పష్టంగా అర్థం కావడం లేదు. నర్సీపట్నం పర్యటనలో కూడా పెద్ద జనసమూహం ఉత్సాహంతో వచ్చింది. అదే సమయంలో, వ్యతిరేక వర్గాలు కూడా ప్రతిఘటన చూపించాయి. ముఖ్యంగా డాక్టర్ సుధాకర్ మరణం నేపథ్యంలో కొన్ని దళిత సంఘాలు జగన్ పర్యటనను వ్యతిరేకించాయి.ఈ పరిస్థితులు ప్రజల పై జగన్ ప్రభావం అంచనా వేయడం కష్టతరం చేస్తాయి. ప్రజల హైప్ ఉన్నప్పటికీ, వాస్తవ మద్దతు ఎంత ఉందో స్పష్టంగా చెప్పలేమని అనిపిస్తోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ పర్యటన విజయవంతమని, ప్రజల మధ్య సానుకూల ప్రభావం చూపించిందని చెప్పడం జరుగుతోంది. అయినప్పటికీ, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పర్యటన సక్సెస్ అయినా, రాజకీయ ఫలితాలు పరిమితమే అన్న టాక్ నడుస్తుంది.ఇంకా, ఈ పర్యటనలో మొదటిసారి వ్యతిరేకతల స్పష్టత గమనించదగ్గది. గతంలో జగన్ పర్యటనలు సులభంగా, ఎటువంటి వ్యతిరేకత లేకుండా సాగాయి, కానీ ఇప్పుడు వివిధ వర్గాల నిరసనలు పర్యటనల్లోకి ప్రవేశించాయి. ఐదేళ్ల పాలనలో ఎదురైన లోపాలు, ప్రజల ఆగ్రహం ఈ పర్యటనల్లో ప్రత్యక్షంగా దర్శనమిచ్చాయి.జగన్ మోహన్ రెడ్డి ఈ పర్యటన ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, వ్యతిరేకత, మద్దతు మిశ్రమంగా ఉండడం వలన, రాజకీయంగా సాధించిన ఫలితాన్ని అంచనా వేయడం కష్టతరం. నర్సీపట్నం పర్యటన, పార్టీ కోసం ఒక కొత్త పరీక్షగా, రాజకీయ సన్నివేశంలో ప్రత్యేక సందర్భంగా నిలిచింది. మొత్తానికి, జగన్ పర్యటనలో ప్రజల మద్దతు ,వ్యతిరేకత, పార్టీ హైప్ రాజకీయ సవాళ్ల సమ్మేళనం ఒక ప్రత్యేక రాజకీయ పరిస్థితిని సృష్టించింది. నవంబర్ 25 వరకు సాగే ఈ ఉద్యమం "కోటి సంతకాల ప్రజా పోరాటం" గా నిర్వహించనున్నారు.ఉద్యమం మొదటి దశలో గ్రామస్థాయిలో సంతకాల సేకరణ జరుగుతుంది. నవంబర్ 22 వరకు ప్రతి గ్రామంలో ప్రజలు పాల్గొని తమ సంతకాలను ఇవ్వనున్నారు. నవంబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించనున్నారు. నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో కూడా ప్రజా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని పార్టీ నిర్ణయించింది.తరువాత దశలో, నవంబర్ 23న సేకరించిన సంతకాల పత్రాలను నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు తరలిస్తారు. నవంబర్ 24న లారీలలో వాటిని తాడేపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చి ప్రజల సమక్షంలో ప్రదర్శిస్తారు. చివరిగా నవంబర్ 25న ఆ కోటి సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్నారు.ఈ ఉద్యమం ద్వారా ప్రజల అభిప్రాయం స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే జగన్ ఉద్దేశ్యంతో ఉన్నారు. ప్రజా ఆస్తులను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఇవ్వడం సరైంది కాదని, ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. మెడికల్ విద్య మరియు వైద్య సేవలు ప్రభుత్వ బాధ్యతగా కొనసాగాలని, ప్రజలు కూడా దీనిపై స్పష్టమైన సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయంగా కూడా ఈ ఉద్యమం జగన్ మోహన్ రెడ్డికి ఒక పరీక్షగా మారింది. ప్రజల మద్దతు ఎంతవరకు లభిస్తుందో, ప్రభుత్వం ఈ ఒత్తిడికి ఎలా స్పందిస్తుందో అన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగా మారింది.

## రాధా ఫ్రెండ్ షిప్... బూమ్ రాంగ్ అవుతుందా

విజయవాడ అక్టోబరు 11, ఉమ్మడి ఏపీలో వంగవీటి కుటుంబానికి ఘనమైన చరిత్ర. వంగవీటి మోహన్ రంగా ఒక చరిత్ర సృష్టించారు. ప్రజా సంఘాల నాయకుడిగా విజయవాడలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే అయ్యింది ఒక్కసారి మాత్రమే అయినా.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయ్యారు. కాపు సామాజిక వర్గానికి అండగా నిలిచారు. అందుకే ఆయన చనిపోయి మూడున్నర దశాబ్దాలు అయినా ఆయన మాత్రం తెలుగు రాజకీయాల్లో సజీవంగా ఉన్నారు. అయితే ఆయన పేరుతో రాజకీయ పార్టీలు లబ్ది పొందుతున్నాయి తప్ప.. ఆయన వారసుడు వంగవీటి రాధాకృష్ణ మాత్రం లాభపడింది తక్కువ. దానికి ఆయన స్వయంకృతాపరాధం ఉంది. మనం తీసుకునే నిర్ణయాలు.. అనుసరించే వ్యూహం బట్టి రాజకీయాల్లో రాణింపు ఉంటుంది. ఈ విషయంలో మాత్రం ఆయన తొందరపాటు చర్యలే ఆయనకు ఈ పరిస్థితికి తెచ్చిపెట్టాయి.2004లో విద్యార్థి దశలో ఉన్నారు వంగవీటి రాధాకృష్ణ. ఆ సమయంలో పాదయాత్ర చేశారు రాజశేఖర్ రెడ్డి. వంగవీటి మోహన్ రంగ కుమారుడిగా గుర్తించి రాధాకృష్ణను ప్రోత్సహించారు. ఏకంగా అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచిన రాధాకృష్ణ 3 పదుల వయసు లోనే అసెంబ్లీలో అడుగుపెట్టారు. అందరి దృష్టిని ఆకర్షించగలిగారు. అయితే 2009లో ఆయన చేసిన తప్పిదం శాపంగా మారింది. ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లిపోయారు రాధాకృష్ణ. రాజశేఖర్ రెడ్డి వద్దని వారించినా వినలేదు. ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అదే ఎన్నికల్లో రెండోసారి కాంగ్రెస్ తరపున గెలిచి ఉంటే తప్పకుండా వంగవీటి రాధాకృష్ణ మంత్రి అయ్యేవారు. ఏపీ రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగేవారుఅయితే అదే ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్లో విలీనం అయిన వేళ చాలా బాధపడ్డారు రాధాకృష్ణ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ తరఫున 2014 ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ ఓడిపోయారు. వైసీపీ సైతం అధికారంలోకి రాలేదు. కనీసం రాధాకృష్ణకు గుర్తింపు దక్కలేదు. 2019 ఎన్నికల్లో వైసీపీ టికెట్ లభించలేదు. దీంతో తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు రాధాకృష్ణ. అది మొదలు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి తరుపున ప్రచారం చేశారు. అయితే చంద్రబాబుతో పాటు లోకేష్ రాధాకృష్ణకు మంచి అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. కానీ ఇప్పుడు స్నేహితుల రూపంలో ఆయనకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.వైసిపి హయాంలో కొడాలి నానితో పాటు వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరు అందరికీ తెలిసిందే. వారిద్దరి ప్రవర్తన పై వైసీపీలో సైతం అభ్యంతరాలు ఉన్నాయి. అయితే వైసిపి అధికారంలో ఉన్నప్పుడు రాధాకృష్ణను ఆ పార్టీలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించినట్లు వార్తలు వచ్చాయి. అదీ జరగలేదు. అయితే ఇప్పుడు రాధాకృష్ణకు మంచి అవకాశాలు దక్కే పరిస్థితి ఉన్న నేపథ్యంలో.. స్నేహం పేరిట వల్లభనేని వంశీతో పాటు నాని ఆయనను కలవడానికి టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. వైసీపీ హయాంలో అధినేత చంద్రబాబుతో పాటు లోకేష్ ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన వ్యక్తులతో వంగవీటి రాధాకృష్ణ ఎలా కలుస్తారని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైపు రాధాకృష్ణ రాజకీయ ఎదుగుదలకు సరైన నిర్ణయాలు తీసుకోలేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్న తరుణంలో.. తన కెరీర్ కు ఇబ్బంది కలిగించే స్నేహాన్ని దూరం పెట్టడమే మేలన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాజకీయాలు వేరు, స్నేహాలు వేరు అని అనవచ్చు. కానీ విపరీతమైన ధోరణిలతో వ్యవహరించే అటువంటి వారికి దూరంగా ఉండడం చాలా మేలు.

## రుషికొండను ఏం చేద్దాం

విశాఖపట్టణం, అక్టోబరు 11,విశాఖ రుషికొండ భవనాలు మరోసారి చర్చకు వచ్చాయి. ఈ భవనాల వినియోగం విషయంలో ఏపీ ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఇప్పటికే అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతోంది. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి ఏపీ ప్రభుత్వానికి ఏర్పడింది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో 500 కోట్ల రూపాయలతో రుషికొండ భవనాలను నిర్మించారు. కానీ ఎందుకు నిర్మించారో అధికారికంగా ప్రకటించలేదు వైసీపీ ప్రభుత్వం. అయితే అది ముఖ్యమంత్రి పరిపాలన కార్యాలయంగా భావించి నిర్మించారని.. అందులో తప్పు ఏముందని అప్పట్లో వైసీపీ నేతలు ప్రశ్నించేవారు. కానీ ఇప్పుడు దానిపై కనీసం కూడా మాట్లాడడం లేదు.విశాఖలో ల్యాండ్ మార్క్. విశాఖలో రిషికొండ అనేది ఒక ల్యాండ్ మార్క్. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం. అక్కడ కొండను గుల్ల చేసి పర్యాటక ఆనవాళ్లను తొలగించారు. భారీ భవంతులను నిర్మించారు. పర్యాటక శాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పూర్తి చేశారు. కానీ ఫలానా కోసం నిర్మాణాలు అని చెప్పలేకపోయారు. పనులు పూర్తి చేసి ప్రారంభించలేకపోయారు. విశాఖ పాలనా రాజధానిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అది ముఖ్యమంత్రి కార్యాలయం కోసమేనని అప్పట్లో మంత్రులు ఒకరిద్దరు ప్రకటించారు. కానీ అధికారికంగా ప్రకటించేందుకు అప్పటి వైసిపి ప్రభుత్వం ముందుకు రాలేదు. 2024 ఎన్నికల్లో వైసీపీ గెలిచి ఉంటే మాత్రం ఆ భవనాల నుంచి ముఖ్యమంత్రి తప్పకుండా ప్రారంభించి ఉండేది అన్నది బహిరంగ రహస్యం.అయితే కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతోంది. కానీ రుషికొండ భవనాల వినియోగం విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోతోంది. మొన్న ఆ మధ్యన సినిమాల చిత్రీకరణతో పాటు సినీ పరిశ్రమకు సంబంధించి ఉపయోగించుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగింది. పర్యాటక రంగంలో పేరు మోసిన సంస్థలకు అద్దెకు ఇవ్వాలన్న ప్రతిపాదన కూడా వచ్చింది. ఆపై పర్యాటక అతిథి గృహాలుగా, భారీ ఎగ్జిబిషన్ల నిర్వహణకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న ప్రతిపాదనలు కూడా వచ్చాయి. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు.తాజాగా ఈరోజు క్యాబినెట్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో రుషికొండ భవనాలపై మరోసారి చర్చ జరిగింది.

# ఇట్టాంటి బంగాళాదుంపలను తింటే.. బతుకు బంగాళాఖాతమే



బంగాళాదుంపలు మన వంటగదిలో సర్వసాధారణంగా కనిపించేవే. వీటితో ఎన్నో వెరైటీ వంటకాలను వండుకోవచ్చు. కర్రీ మొదలుకుని ఫ్రై దాకా.. అలాగే- ఫ్రెంచ్ ఫ్రైస్ మొదలుకుని పొటాటో ట్విస్టర్ దాకా రుచికరంగా బంగాళాదుంపలను రోజువారీ ఆహార పదార్థాల్లో తీసుకుంటూ ఉంటాం. ఒక్కసారి అవి మొలకెత్తడం లేదా ఆకుపచ్చగా మారడం మొదలుపెడితే- వాటిని పక్కన పెట్టేయడానికి మించిన మంచిపని మరొకటి ఉండదు. ఇలాంటి బంగాళాదుంపలో ఆరోగ్యానికి హానికరమైనవని డాక్టర్లు చెబుతున్నారు. బంగాళాదుంపలు మొలకెత్తడం లేదా ఆకుపచ్చ రంగులోకి మారడం అంటే- అవి తమను తాము కీటకాల నుండి రక్షించుకోవడానికి విషపూరిత సమ్మేళనాలను ఉత్పత్తి చేస్తున్నాయని అర్థం. గ్లైకోఅల్కలాయిడ్స్ అని పిలువబడే సోలనైన్, చకోనైన్ వంటి ప్రధాన విష పదార్థాలు బంగాళాదుంపలు మొలకెత్తినప్పుడు ఉత్పత్తి అవుతుంటాయి. వీటిని తీసుకోవడం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కూడా దారితీయవచ్చు. ' జర్నల్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ ఫుడ్ కెమిస్ట్రీలో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం- మొలకెత్తిన బంగాళాదుంపలలో సోలనైన్ స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. ఇది తీవ్రమైన విషపూరిత ప్రభావాలకు కారణమవుతుంది. వికారం, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, తలనొప్పి, మైకం, ఇంకా తీవ్రమైన సందర్భాల్లో మతిమరుపు లేదా పక్షవాతం వంటి నరాల సంబంధిత సమస్యలు కూడా తలెత్తవచ్చు. గ్లైకోఅల్కలాయిడ్స్ అనేవి బంగాళాదుంపలు స్వీయ రక్షణ కోసం ఉత్పత్తి చేసే సహజ విష పదార్థాలు. తాజా బంగాళాదుంపల్లో ఇవి తక్కువ మొత్తంలో ఉంటాయి. అవి మొలకెత్తినప్పుడు లేదా ఆకుపచ్చగా మారినప్పుడు వాటి స్థాయి పెరుగుతుంది. సోలనైన్, చకోనైన్ అధిక మొత్తంలో తీసుకున్నప్పుడు జీర్ణ సంబంధిత సమస్యలను, నరాల సంబంధిత లక్షణాలను కలిగిస్తాయి. ఆకుపచ్చగా మారిన లేదా మొలకెత్తిన బంగాళాదుంపలను తినకుండా ఉండటం మంచిది. ఆకుపచ్చ రంగులో మారినప్పుడు క్లోరోఫిల్ అభివృద్ధి చెందుతుంది. మొలకెత్తిన బంగాళాదుంపలను తినడం ముఖ్యంగా పిల్లలు, వృద్ధులకు ప్రమాదకరం. మొలకెత్తిన బంగాళాదుంపలను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలు గ్లైకోఅల్కలాయిడ్స్ అధికంగా ఉన్న బంగాళాదుంపలను తీసుకోవడం వల్ల సోలనైన్ విషం బారిన పడవచ్చు. వికారం, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, తలనొప్పి, మైకం, గందరగోళం లేదా మతిమరుపును కలిగించడం దీని లక్షణం. బంగాళాదుంపలను చల్లని, చీకటి, పొడి ప్రదేశంలో ఉంచడం వల్ల అవి మొలకెత్తకుండా చూడవచ్చు. వండడానికి ముందు ఏవైనా ఆకుపచ్చ భాగాలను లేదా మొలకలను తొలగించాలి. మెత్తగా, ముడతలు పడిన లేదా ఎక్కువగా మొలకెత్తిన బంగాళాదుంపలను పారవేయాలి. ఉడకబెట్టడం లేదా వేయించడం వలన విష పదార్థాలు కొద్దిగా తగ్గుతాయి గానీ అవి పూర్తిగా తొలగిపోవు.

# బాగా పాలిష్ పెట్టిన బియ్యంతో ఈ తీవ్రమైన వ్యాధి.. జాగ్రత్త!



మనం పాలిష్ చేసిన బియ్యంతో వండిన అన్నాన్ని తింటున్నాం. ఇక అసలే బియ్యం పాలిష్ చేసి ఉంటే దానిని మరింత గట్టిగా పిసికి పిసికి నీళ్లతో కడుగుతున్నాము. దీంతో బియ్యంలో ఉండే థయామిన్ పోతుంది. దీనివల్ల విటమిన్ బి1 లోపం వస్తుంది. ఇది తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా ఇది బెరిబెరి వ్యాధి రావడానికి కారణమవుతుంది. బెరిబెరి వ్యాధి వచ్చేది ఇందుకే బెరిబెరి అనేది విటమిన్ బి1 లోపం వల్ల వచ్చే ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది మన శరీరంలోని గుండెను మరియు నాడీ వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది. ఇందులో తడి బెరిబెరి, పొడి బెరిబెరి అని రెండు రకాలు ఉంటాయి. ముఖ్యంగా తడి బెరిబెరి గుండె మరియు రక్త ప్రసరణ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. తీవ్రమైన సమయాలలో ఇది గుండె ఆగిపోవడానికి కూడా కారణమవుతుంది. ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త గుండె పనితీరులో మార్పులు, శ్వాస ఆడక పోవడం వంటి లక్షణాలు ప్రధానంగా దీనితో కనిపిస్తాయి. ఇక పొడి బెరిబెరి శరీరంలోని నరాలను, కండరాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కండరాల బలహీనత, నరాల నష్టం, నడకలో ఇబ్బంది, స్పర్శ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చేతులు, కాళ్ళల్లో తిమ్మిర్లు రావడంతో పాటు నడకలో ఇబ్బంది, మానసిక గందరగోళం, మాటలు తడబడడం వంటి లక్షణాలు పొడి బెరిబెరి వ్యాధిలో కనిపిస్తాయి. ఈ చర్యలతోనే బెరిబెరి వ్యాధి అసలు ఈ తడి బెరిబెరి, పొడి బెరిబెరి ఎందువల్ల వస్తాయి? కారణాలు ఏమిటి.. అంటే ముఖ్యంగా శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తినడం వల్ల, దయా అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోకపోవడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. అంతేకాదు ఎక్కువగా ఆల్కహాల్ తీసుకునే వారిలోనూ ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. ఇవి మాత్రమే కాకుండా థయామిన్ తీసుకోలేని జన్యుపరమైన సమస్యలు శరీరానికి ఉంటే కూడా ఈ వ్యాధి వస్తుంది.ఆహారంలో థయామిన్ లోపం ఉండడం వల్ల శిశువులకు ఆ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. ఇటీవల కాలంలో మళ్ళీ బెరిబెరి కేసులు పెరుగుతున్నాయి. కనుక వైద్యులు దీనిపైన ప్రజలకు అవగాహన కల్పించాలి . కంప్లీట్ గా పాలిష్ పెట్టిన బియ్యం తినకుండా, బియ్యంలో థయామిన్ ఉండేలా చూసుకోవాలి. తక్కువ పాలిష్ చేసిన దంపుడు బియ్యాన్ని తినడం మంచిది. రేషన్ షాపుల్లో ఇచ్చే ఫోర్టిఫైడ్ బియ్యం తిన్నా దీనికి చెక్ ఇక ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న పోషకాలున్న ఫోర్టిఫైడ్ బియ్యం తిన్నా కూడా మంచిదే మన తెలుగు రాష్ట్రాలలో గోదావరి జిల్లాలలోనూ, ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్నగర్ జిల్లాలోనూ ఈ బెరిబెరి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి కనుక ఈ వ్యాధి విషయంలో జాగ్రత్తగా ఉండడం అవసరం ఆహారంలో థయామిన్ ఉండేలా చూసుకోవడం చాలా అవసరం.

# షుగర్.. మోర్ అండ్ మోర్ డేంజరస్ బాస్



తీపి పదార్థాలను చూడగానే చాలామందికి నోరూరుతుంది. లొట్టలేసుకుంటూ తినాలనిపిస్తుంది. తింటారు కూడా. జిలేబీ, బాదుషా, జాంగ్రీ, లడ్డు వంటి చక్కెరతో తయారు చేసిన పదార్థాలను ఎప్పుడెప్పుడు తిందామా అనే ఆలోచనతోనూ చాలామంది ఉంటారు. మితిమీరిన చక్కెర పరిమాణాన్ని వినియోగించడం వల్ల మన ఆరోగ్యంపై పడే దుష్ప్రభావం గురించి పెద్దగా పట్టించుకోరు. టీ, కాఫీలోనూ మరింత ఎక్కువగా చక్కెరను కలుపుకొని తాగేవారిని మనం చూసే ఉంటాం. మోతాదుకు మించిన చక్కెర శరీరంలోకి చేరడం వల్ల సంభవించే దుష్పరిమాణాలు తెలిస్తే.. బహుశా ఆ సాహసం చేయకపోవచ్చు. చక్కెర కంటే బెల్లం వినియోగమే మంచిదంటూ నిపుణులు చెబుతుంటారు. దీనికి కారణం- చక్కెరతో పోల్చుకుంటే బెల్లంలో ఐరన్ శాతం అధికంగా ఉండటమే. చక్కెర అనేది ఒక రకమైన విషంగా చెప్పుకోవచ్చు. ఇది అనేక వ్యాధులకు కారణమని శాస్త్రీయబద్ధంగా నిరూపితమైంది కూడా. మరిన్ని కనుగొనండి ఆరోగ్యం చక్కెర స్వీట్లు జిలేబీ మిఠాయి వద్దా..? అసలు విషయం..!!" మన రోజువారీ దినచర్యల్లో భాగంగా చక్కెర వినియోగం అనేది 10 శాతానికి మించకూడదని నిపుణులు సూచిస్తుంటారు. రోజువారీ దినచర్యలో 10 శాతం పరిమాణం వరకు చక్కెను వినియోగించుకోవచ్చని చెబుతున్నారు. చక్కెర తయారీ ప్రక్రియలో ఉపయోగించే ప్రధాన పదార్థం సల్ఫర్. సల్ఫర్ ఎందులో వాడతారో మనకు తెలుసు కదా? బాణసంచా తయారీలో దీన్ని వాడుతుంటారు. సల్ఫర్..ఓ రసాయన మూలకం. అది మన శరీరంలోకి వెళ్లిన తరువాత.. దాన్ని ప్రక్షాళన చేయడం చాలా కష్టం. అనారోగ్యానికి దారి తీసే కొలెస్ట్రాల్ స్థాయిని ఇది పెంచుతుంది. చక్కెర మన శరీర బరువును పెంచుతుంది. ఊబకాయానికి కారణమౌతుంది. చక్కెర బ్లడ్ ప్రెషర్ పెరగడానికి కారణం అవుతుంది. మెదడుపై ఓ రకమైన దుష్ప్రభావాన్ని ఇది చూపుతుందని శాస్త్రీయ బద్ధంగా నిరూపితమైనట్లు నిపుణులు చెబుతున్నారు. చక్కెరకు ఉన్న ప్రధాన లక్షణం.. మనకు తీపి తెలియజేయడం. అందులో సుక్రోజ్ శాతం అధికంగా ఉండటం వల్లే దాని తీపి అనేది మనకు తెలుస్తోంది. సుక్రోజ్‌ను మాత్రం మనుషులు జీర్ణం చేసుకోవడం కష్టం. అది అంత సులువుగా జీర్ణం కాబోదు. జంతువుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉంటుంది. డయాబెటిస్‌కు ప్రధాన కారణం చక్కెర. కడుపు పుండుకు చక్కెర ప్రధాన కారణం. శరీరంలో ట్రైగ్లిజరైడ్స్ పెరుగుదల చక్కెర వల్ల వస్తుంది.

# బొల్లి మచ్చలతో బాధపడుతున్నారా..? శాశ్వత పరిష్కారం ఇదేనా..?



బొల్లి మచ్చలు అనేది చర్మ వ్యాధి. చర్మం కొన్నిచోట్ల సహజ రంగును కోల్పోయి తెల్లగా మారుతుంది. దీనినే చాలామంది తెల్లపొడ, బొల్లి, విటిలిగో అనే పేర్లతో పిలుస్తారు. కొందరికి అక్కడక్కడా ఉంటాయి. మరికొందరికి శరీరమంతా విస్తరిస్తుంటాయి. ఈ మచ్చల కారణంగా చాలామంది బహిరంగ ప్రదేశాల్లో తిరిగేందుకు అసౌకర్యంగా భావిస్తుంటారు. దీంతో వారిలో ఆత్మవిశ్వాసం దెబ్బతింటుంది. అయితే బొల్లి రావడానికి వివిధ కారణాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు.మారుతున్న కాలాన్ని బట్టి వైద్యరంగం కొత్త పుంతలు తొక్కుతున్న ఈ సమయంలో బొల్లి వ్యాధికి ఆధునిక వైద్యరంగంలో ఓ అద్భుతమైన చికిత్స అందుబాటులో ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ చికిత్స వల్ల శరీరంపై ఉండే తెల్లటి మచ్చలను కనిపించకుండా చేసుకోవచ్చని అంటున్నారు. బొల్లి మచ్చలు రావడానికి అనేక కారణాలు ఉన్నట్లు వైద్యులు వివరిస్తున్నారు. ఈ మచ్చలు ఆటో ఇమ్యూన్ డిసీజ్ కారణంగా.. మరికొంత మందిలో వంశపారంపర్యంగా వస్తాయని వివరిస్తున్నారు. అయితే ఈ మచ్చలు శరీరంపై ఏర్పడితే తగిన చికిత్స తీసుకోవడమే మంచిదని వైద్యులు అంటున్నారు.మైక్రో పిగ్మెంటేషన్ చికిత్స ద్వారా బొల్లి మచ్చలను నివారించవచ్చని వైద్యులు వివరిస్తున్నారు. మైక్రో పిగ్మెంటేషన్ అంటే, స్కాల్ప్ (తలకు) లేదా ఇతర చర్మ భాగాలకు చిన్న చిన్న చుక్కలుగా పిగ్మెంట్ ను నిక్షిప్తం చేసే ప్రక్రియ. పర్మనెంట్ లేదా సెమీ- పర్మనెంట్ కాస్మెటిక్ ప్రక్రియగా దీన్ని అభివర్ణిస్తారు. సాధారణంగా దీన్ని కనుబొమ్మలు, కనురెప్పలు, పెదవులు, జుట్టు రాలిన చోట ట్రీట్ మెంట్ చేస్తారు. అలాగే తెల్ల మచ్చలు ఉన్నచోట చికిత్స అందిస్తారు. ఇలా చేయడం వల్ల బొల్లి మచ్చలతో బాధపడేవారిలో కొంత వరకు ఆత్మవిశ్వాసం, నమ్మకం కలుగుతాయని నిపుణులు వివరిస్తున్నారు.


# రోజూ అల్లం తింటే.. షుగరు నియంత్రణ, అద్భుత ప్రయోజనాలు..!!



అల్లం ప్రతి ఇంట్లో వాడతారు. అల్లంలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఆహారంలో మసాలాగా మాత్రమే కాకుండా టీ, డికాక్షన్, ఆయుర్వేద ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. అల్లం వివిధ ఆరోగ్యకరమైన, ప్రయోజనకరమైన ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది శరీరం ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి, మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లంలో వాపు, మంట లక్షణాలను తగ్గించే యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు, వికారాన్ని తగ్గించే శక్తి పుష్కలంగా ఉంటుంది. షుగరు నియంత్రణలోనూ మేలు చేస్తుంది. అల్లం జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుందని, జీర్ణాశయం నుంచి ఆహారం వేగంగా కదలడానికి సహాయపడుతుంది. దీంతో, అజీర్ణం, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే, గర్భధారణ సమయంలో వచ్చే ఉదయపు వికారం, ప్రయాణంలో వచ్చే మోషన్ సిక్‌నెస్, కీమోథెరపీ తర్వాత వచ్చే వికారాన్ని తగ్గించడంలో అల్లం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇందులో జింజెరోల్ అనే శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయని, ఇవి బాడీ పెయిన్స్, వాపును తగ్గిస్తాయి. నెలసరి సమయంలో వచ్చే పొత్తికడుపు నొప్పి నుంచి ఉపశమనం కలిగించడంలో కూడా ఇది ప్రభావవంతంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని యాంటీ మైక్రోబయల్ లక్షణాల వల్ల కొన్ని రకాల బ్యాక్టీరియా, వైరస్?లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అల్లంలోని పోషకాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గిస్తాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి.మరిన్ని కనుగొనండి రాజనీతిబిబ జాతీయ వార్తల సేవలు సినిమా వార్తల సేవలు స్పోర్ట్స్ న్యూస్ విద్య ఉద్యోగ సమాచారం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం, డయాబెటిస్ ఉన్నవారిలో మొత్తం గ్లైసెమిక్ నియంత్రణను మెరుగుపరచడంలో సహాయపడుతుందని నిపుణులు వెల్లడించారు. గ్లైసెమిక్ నియంత్రణ మెరుగుపరుస్తుంది. అల్లం మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని, వయస్సు సంబంధిత అభిజ్ఞా క్షీణత నుంచి కాపాడుతుందని పలు అధ్యయనాల్లో తేలింది. యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మెరుగైన జ్ఞాపకశక్తి, అభిజ్ఞా పనితీరుకు దోహదం చేస్తాయని చెబుతున్నారు. అల్లం సాధారణంగా చాలా మందికి సురక్షితమే అయినప్పటికీ, కొన్ని మందులు వాడేవారికి లేదా లేదా నిర్దిష్ట ఆరోగ్య పరిస్థితులు ఉన్న వ్యక్తుల విషయంలో మాత్రం వైద్యుల సూచనల మేరకు వినియోగించాలి.


# కలబంద గుజ్జుతో అందం, ఆరోగ్యం..బీపీ, షుగర్ తో పాటు బరువుకు చెక్!

ప్రకృతిలో ఉండే అనేక మొక్కలు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. అటువంటి వాటిల్లో చాలా గొప్ప సుగుణాలు ఉన్న మొక్క కలబంద. కలబంద గుజ్జును కాస్మోటిక్స్ లోను, ఫుడ్, స్కిన్ కేర్ ప్రొడక్ట్స్ తయారు చేయడంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. కలబంద మొక్కలో ఉండే ఔషధ గుణాలు మన శరీరానికి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. కలబందతో జుట్టుకు ఆరోగ్యం మన చర్మం కోమలంగా ఉండేలా మార్చే గొప్ప గుణం కలబంద కు ఉంది. కలబంద 96% నీటిని కలిగి గుజ్జుగా ఉంటుంది. ఇది అన్ని రకాల వాతావరణంలోనూ పెరుగుతుంది. అలోవెరా గుజ్జును మనం జుట్టుకు కూడా అప్లై చేసుకోవచ్చు. కొబ్బరినూనె, అలోవెరా జెల్ జుట్టుకు బాగా పట్టిస్తే తలలో ఉన్న చుండ్రు పోవడంతో పాటు, మృత కణాలు తొలగిపోయి, జుట్టు నున్నగా మారుతుంది. మరిన్ని కనుగొనండి వ్యాయామ కార్యక్రమాలు ఆయుర్వేద ఉత్పత్తులు కొబ్బరి నూనె ఆరోగ్య సంరక్షణ సేవలు ఆరోగ్య సంరక్షణ చర్మ ఆరోగ్యానికి కలబంద గుజ్జు జుట్టు మెరుస్తూ స్మూత్ గా తయారవుతుంది. జుట్టు రాలిపోయే సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు కలబంద గుజ్జును ఉపయోగిస్తే మంచి ఫలితాలు ఉంటాయి. ఇక చర్మానికి అలోవెరా జెల్ చేసే మేలు అంతా ఇంతా కాదు. స్నానం చేసే ముందు అలోవెరా గుజ్జుతో ఒళ్లంతా రుద్దుకుని, ఐదు నిమిషాల తర్వాత స్నానం చేస్తే చర్మం శుభ్రంగా క్లీన్ అవుతుంది. సబ్బుతో అవసరం ఉండదు. చర్మం మెరుస్తూ నిగారింపును సొంతం చేసుకుంటుంది. బీపీ, షుగర్, మల బద్ధకాన్ని కంట్రోల్ చేసే కలబంద బిపి, షుగర్ వంటివి తగ్గడానికి కలబంద బాగా ఉపయోగపడుతుంది




# మాస్ జాతర నుంచి మరో పాట

## ఓలేఓలే పాటపై విమర్శలను తిప్పికొట్టిన రవితేజ





రవితేజ  హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు.  విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లిష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.

# కాంతారా ఎఫెక్ట్ కోసం చాలా కష్టపడ్డాం

## సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిత్రం 'కాంతార: చాప్టర్1. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ కథ, కథనాలతోనే కాకుండా, విజువల్స్ పరంగానూ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా టైగర్ సీక్వెన్స్, యాక్షన్ సన్నివేశాలు, రథంపై యుద్ధం, సహజమైన అడవుల్లో తీర్చిదిద్దిన సన్నివేశాలు సినిమాకు ఫ్రెష్‌లుక్‌ను తీసుకొచ్చాయి. ఈ విజువల్ వండర్ వెనక రిషబ్‌శెట్టి విజన్‌తో పాటు, సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్  విజన్ కూడా ఉంది. తాజాగా ఈ సినిమా మేకింగ్ వెనక ఉన్న ఆసక్తికర విషయాలను అరవింద్ పంచుకున్నారు. కాంతార: చాప్టర్1' 95 శాతం చిత్రీకరణ కర్ణాటకలోని కుందాపురలోనే తీశాం. దాదాపు రెండేళ్ల పాటు చిత్రబృందం అంతా అక్కడే ఉంది. షూటింగ్ జరిగినన్ని రోజులు ఒత్తిడి, నిద్ర లేని రాత్రులు గడిపాం. కానీ, సవాళ్లు స్వీకరించినప్పుడే అసలైన ప్రతిభ బయటపడుతుంది. రోజూ నేను లైట్లతో ప్రయోగాలను చేసేవాడిని. దర్శకుడు అనుకున్నట్లు సీన్ వచ్చేవరకూ ఏ విషయంలోనూ అస్సలు వెనక్కి తగ్గేవాళ్లం కాదు.




అటవీ ప్రాంతంలో సరైన లైటింగ్ ఎఫెక్ట్ రావడానికి ఒక్కోసారి వారాల సమయం పట్టేదన్నారు. ఈ మూవీలో ప్రేక్షకులను విశేషంగా అలరించింది టైగర్ సీక్వెన్స్. ముఖ్యంగా పిల్లాడి చుట్టూ పులి తిరుగుతుంటే తెరపై ఆ సన్నివేశాన్ని చూసే ప్రేక్షకుడి ఒళ్లు గగుర్పొడిచింది. 'పులికి సంబంధించిన అన్ని సన్నివేశాలను షూటింగ్ మొదలుపెట్టిన సంవత్సరంలోనే తీసేశాం.  నిజంగా పులి నడుచుకుంటూ వస్తే, ఎక్కడెక్కడ నీడ పడుతుంది? బిడ్డ చుట్టూ ఉన్న ఆకులు, ఆ వాతావరణం ఎలా కనపడాలి? ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, ఆ సీన్‌ను తీశాం. రిషబ్‌లో ఉత్సాహం అనంతం. అతడు నటిస్తుంటే, మొత్తం సెట్ దాన్ని ఫీలయ్యేది. ముఖ్యంగా గులిగా కనిపించే ఎమోషనల్ సీన్స్ ఒకట్రెండు టేక్స్‌లోనే ఓకే చేయాలి. లేకపోతే, అన్నిసార్లు ఆ స్థాయి భావోద్వేగాలు రావని అన్నారు. యువరాణి కనకవతి గుర్రంపై వచ్చే సన్నివేశం తెరకెక్కించడం మాకు కాస్త కష్టమనిపించింది. ఆ లొకేషన్ అడవిలో చాలా దూరం. కొత్తపుర నుంచి దాదాపు గంటన్నర పాటు ప్రయాణం చేయాల్సివచ్చేది. మరో అరగంట నడుచుకుంటూ వెళ్లాలి. ఆ తర్వాత 45 నిమిషాల పాటు ఒక కొండను ఎక్కి దిగాల్సి వచ్చేది. కేవలం మూడు నిమిషాల నిడివి గల సీన్‌కు నాలుగు రోజులు షూట్ చేశాం. ఇక వాతావరణం కూడా చాలాసార్లు ఇబ్బందిపెట్టేది. ఈ విషయంలో ప్రొడక్షన్ టీమ్‌కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. వర్షం మొదలైన నిమిషాల్లోనే అంతా క్లియర్ చేసేవాళ్లు. ఒకసారి భారీ వర్షం కారణంగా మేము నిర్మించిన బ్రిడ్జ్ కూడా కొట్టుకుపోయింది. దీంతో వారం పాటు అడవిలోనే ఉండాల్సివచ్చింది. ఇలా మొత్తం 200 రోజులు షూటింగ్ చేశాం అని అరవింద్ కశ్యప్ చెప్పుకొచ్చారు.

# మళ్లీ అవకాశాలు పట్టుకుంటున్న పూజా



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే. తమిళం, హిందీ, తెలుగు భాషల్లో టాప్ స్టార్లతో కలిసి నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ పొడుగు కాళ్ల సుందరికి తెలుగులో హిట్ పడక చాలా కాలమే అవుతుంది. తెలుగులో కూడా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ఈ లీడింగ్ హీరో రవి నెలకుడిటి దర్శకత్వంలో ఓ తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో జెట్ స్పీడ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఈ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత పూజా హెగ్డే మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటుందని టాక్. అయితే రెమ్యునరేషన్ భారీగా డిమాండ్ చేస్తున్న కారణంగా పూజాహెగ్డే తెలుగు సినిమాలకు దూరమైందని కొన్ని రోజుల క్రితం వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ దుల్కర్ సల్మాన్ టీంకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో పూజా హెగ్డేను తమ టీంలోకి తీసుకుందట. ఇక ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ తెలుగులో దుల్కర్ సల్మాన్ సినిమాతో మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ సినిమాలో మోనికా స్త్రా కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కూలీ సాంగ్ భారీ హిట్ అయింది. ఇక దుల్కర్ సల్మాన్ సినిమా బ్లాక్ బస్టర్ అయితే పూజ హెగ్డేకు తెలుగులో మళ్లీ మంచి రోజులు వచ్చినట్టేనని చెప్పొచ్చు.




# ఓటిటిలోకి వార్-2 ఎంటర్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతానానికి ఎ÷-లాన్ చేస్తాయి. ఈ మిషిన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.



# పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

## :మాజీ ఎమ్మెల్యే షకిల్.బోధన్



(విజయసారథి):ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఏకరాకు ? 35000 నష్టం జరిగిందని అందులో సగమైన ?15000 అయినా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే షకీల్ అమెర్ డిమాండ్ చేశారు.కొసమెరుపు... త్వరలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని మంత్రి హోదాలో చూడాలని మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేసే విధంగా నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఆయనకు మంత్రి పదవి రావాలని దేవుని ప్రార్థిస్తున్నట్టు తెలియజేశారు.

# విశాఖపట్నం జిల్లాలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి

## : జాయింట్ కలెక్టర్ కే మయూర్ అశోక్



విశాఖపట్నం(విజయసారథి):జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఖరీఫ్ సీజన్ 2025?26లో ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సీజన్‌లో జిల్లాలో మొత్తం 40 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 10,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు వెల్లడించారు.ధాన్యానికి కనీస మద్దతు ధర (ఓూఖ) నుసాధారణ రకం (కామన్) క్వింటాకు ?2,369,ఎ గ్రేడ్ రకం క్వింటాకు ?2,389గా నిర్ణయించినట్లు తెలిపారు.ఇది గత సంవత్సరం కంటే ?69 ఎక్కువగా ఉందని ఆయన వివరించారు.రైతులు ధాన్యం విక్రయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా టోల్‌ఫ్రీ నంబర్ 1967 కు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సంప్రదించవచ్చని, అదనంగా జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 7702003581 ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# దాడిని సమర్థిస్తున్నారా విమర్శిస్తున్నారా. కెవిపిఎస్ నాయకులు

ఉండవెల్లి. అక్టోబర్ 11 సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని బిజెపి పెద్దలు సమర్థిస్తున్నారా విమర్శిస్తున్నారా దేశ ప్రజలకు తెలపాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. శనివారం ఉండవెల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన వాదం పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినా బిఆర్ గవాయ్ పై దాడి చేయడానికి ప్రయత్నించడం సమంజసం కాదని అన్నారు. దేశంలో అత్యున్నత స్థాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడితో అంతర్జాతీయ స్థాయిలో దేశం పరువు పోతుందని అన్నారు. ప్రపంచ దేశాల ముందు తలదించుకునే పరిస్థితి సనాతనవాదులు కల్పిస్తున్నారని ఇలాంటి వారిపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్లు రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా ప్రవర్తిస్తున్నారని శాసనసభలో చేసిన బిల్లులను గవర్నర్లు రాష్ట్రపతి ఆమోదించకుండా సంవత్సరాల తరబడి పెండింగ్లో పెట్టడం సరికాదని నిర్దిష్ట కాలపరిమితి 3 నెలలోపు ఆమోదించడమా తిరస్కరించడమా చేయాలని అలాగే బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లు గల్లంతు అయినా సందర్భంగా సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని అందరికీ ఓటు హక్కు కల్పించాలని తీర్పునిచ్చిందని ఇలాంటి తీర్పులని సహించని సనాతనవాదులు దాడులకు దిగుతున్నారని విమర్శించారు ఈ దాడుల వెనుక ఎవరున్నారో ప్రజలకు సులభంగా అర్థం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ నాగరాజు ఈశ్వరన్న వెంకటస్వామి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సిపిఎం కార్యాలయం

## సిపిఎం పట్టణ కార్యాలయ ప్రారంభంలో గఫూర్

## కార్పోరేట్ శక్తులకు దాసోహమైన కూటమి, బిజెపి ప్రభుత్వాలు



కర్నూలు,అక్టోబరు11: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సిపిఎం కార్యాలయం కేంద్రీకృతం కావాలని, ప్రజా పోరాటాలకు అందరూ సంఘటితంగా పోరాడాలని మాజీ ఎమ్మెల్యే ఏంఏ గఫూర్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని తేరు బజార్ లోని సిపిఎం పుచ్చలపల్లి సుందరయ్య భవనం కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ జెండాను సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు రైతు సంఘ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పద్మశాలి కళ్యాణ మండపంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవన ప్రారంభోత్సవ సభ పట్టణ పార్టీ కార్యదర్శి గోవిందు అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వము, రాష్ట్రంలో తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వము కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నాటంలో ఇటువంటి సందేహం లేదన్నారు. 11 సంవత్సరాల క్రితం దేశంలో తాను ప్రధానమంత్రిని అయితే స్విస్ బ్యాంకులో భారతదేశం రాజకీయ నాయకుల పెట్టుబడిదారుల నల్లధనాన్ని తీసుకువచ్చి ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క వ్యక్తికి 15 లక్షల చొప్పున వేస్తానని పేర్కొన్నారని, ఇప్పటికీ నల్లధనం తీసుకురాలేదన్నారు. పెద్ద నోట్లు రద్దు చేసిన సమయంలో దేశంలోని పరిస్థితులు మారుస్తానని దేశ పౌరులకు ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తానని, ఉద్యోగ కల్పన చేస్తానని ఆరు నెలల సమయం అని చెప్పి లేకపోతే నన్ను ఉరి తీయమని మోడీ పేర్కొన్నారని అన్నారు. అయితే ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం భారత దేశ దారిద్యరేఖ దిగువ స్థానాలు 129 వ స్థానంలో భారతదేశం ఉందని, మనకంటే పాకిస్తాన్ రెండు స్థానాలతో 127 స్థానంలో ఉండి మెరుగ్గా ఉందన్నారు. అలాగే శ్రీలంక కూడా మెరుగ్గా ఉందన్నారు. ఇక కొత్తగా జీఎస్టీ ఎత్తివేసామని దీని నుండి ప్రతి కుటుంబానికి పదివేల రూపాయల మిగులు వస్తుందని పేర్కొంటున్నారని, ఎవరి కుటుంబాల్లోనైనా పదివేల మిగులు వచ్చిందని ప్రశ్నించారు. అలాగే దేశవ్యాప్తంగా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వము జిఎస్టి ఎత్తివేసినట్లు దాని నుండి ప్రజల జీవితంలో మెరుగుదల వచ్చినట్లు సంబరాలు చేసుకుంటున్నాయని జీఎస్టీని అమలు తీసుకువచ్చిందే బిజెపి ప్రభుత్వమని ఇది సిగ్గుచేటు అని, దీని పేరుతో సంబరాలు చేసుకోవడం అనాలోచిత నిర్ణయం అన్నారు. అలాగే దేశంలో 2014 ముందు అధికారంలో రావడానికి రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు తీసుకువస్తామన్నారు. ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు ఊడగొట్టి ప్రభుత్వ సెక్టార్ లోని అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు ఊడ కొట్టిన ఘనత బిజెపికి దక్కిందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో రాకముందు కంటే నిరుద్యోగశాతం దేశంలో విపరీతంగా పెరిగిందన్నారు. ఇక ప్రశ్నించే తత్వం వచ్చినప్పుడు అంతా దేశంలో హిందువులు ముస్లింలు, హిందువులు క్రైస్తవుల మధ్య విభజన తీసుకొచ్చి తన పబ్బం గడుపుతుంది అన్నారు. కావున ప్రజలు ఓటు వేసే సమయంలో ప్రజా సంక్షేమ ని ఎవరు కోరుతారు మతం పేరు మీద అభివృద్ధి లేని పార్టీలకు ఓట్లు వేస్తే నిత్యం సమస్యలతో ఉంటామన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర వర్గ సభ్యులు ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకాకుళం నుండి పుట్టపర్తి వరకు రైతుల భూములను కంపెనీల పేరుతో, సెజ్ పేరుతో సోలార్ కంపెనీలకు అప్పనంగా కట్టబెడుతున్నారని, ఈ విషయంలో రైతులను మభ్యపెడుతున్నారని స్వల్పకాలికంగా రైతులు లబ్ది పొందిన దీర్ఘకాలికంగా నష్టపోతారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము పత్తి దిగుమతులకు సుంకాన్ని ఎత్తివేయడంతో మన ప్రాంతాల్లో పండించిన పత్తి రైతుకు గిట్టుబాటు ధర లేక నష్టాలపాట పట్టారన్నారు. అలాగే గత సంవత్సరం మిర్చి ధర విపరీతంగా పతనం కావడంతో రైతులు అప్పుల పాలయ్యారు అన్నారు. ఈ సంవత్సరం ఉల్లి రైతు గిట్టుబాటు ధర లేకపోవడంతో పొలాల్లోనే ఉల్లిని వదిలేసుకుంటున్నారన్నారు. అలాగే పత్తికొండ ఆస్పరి ప్రాంతాల్లో టమోటా రైతుకు కిలో రెండు రూపాయలు కూడా దక్కడం లేదని, అలాగే రిటైల్ మార్కెట్లో కిలో 15 నుండి 30 రూపాయలు పలుకుతుందన్నారు. ఇవన్నీ నియంత్రించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరు తినట్లు వ్యవహరిస్తుందన్నారు. అలాగే కర్నూల్ పశ్చిమ ప్రాంతంలో సాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 2019 ఎన్నికల ముందు జిల్లాలోని పశ్చిమ ప్రాంతం గుండ్రేవుల వేదవతి ఆర్డీఎస్ కుడికాలు శంకుస్థాపన చేశారని మళ్లీ 2024లో అధికారంలో వచ్చి 14 నెలల సమయం కావస్తున్న వాటికోసం ఒక రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. ప్రాజెక్టులు ఈ ప్రాజెక్టులో ఈ ప్రాంత ప్రయోజనాలు ఎన్నికల వాగ్దానాలుగా ప్రజలకు అందని ద్రాక్షగా మిగులుస్తున్నారన్నారు. కావున ప్రజలు సంఘటితం కావాలన్నారు. అలాగే సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా సీనియర్ నాయకులు బి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ రైతు సంఘం నాయకులు సి హనుమంతు, సిపిఎం నాయకులు రాముడు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా సాగునీరు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని ఎన్నికల ముందు పరిష్కరిస్తామని గెలిచిన తర్వాత మర్చిపోతున్నారన్నారు. బతకడానికి సౌకర్యాలు లేక ఆదాయం లేక గ్రామాలను వదిలి వెళ్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో సాగునీటి వనరులను పెంపొందించి , పరిశ్రమ నెలకొల్పి ఉపాధి కల్పించాల్సింది పోయి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. రైతాంగాన్ని విస్మరించారని సంఘటిత అసంఘటిత రంగ రంగంలో కార్మికులకు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి హామీలు అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ అంగన్వాడీ టీచర్లకు ఆశ వర్కర్లకు గత ప్రభుత్వంపై పోరాడిన సమయంలో నాడు సమ్మె టెంట్లు దగ్గరకు వచ్చి తాము అధికారంలో వచ్చిన 100 రోజుల్లో తమ డిమాండ్లు నెరవేరుస్తామని తమకు మహిళలంటే ఎంతో ప్రాధాన్యత ఇస్తామన్నారు. ముఖ్యంగా పట్టణంలో చేనేత వర్గాల పరిస్థితి నానాటికి దిగజారుతుందని, వారి జీవితాల్లో మెరుగు చేసే చర్యలు చేపట్టడం లేదన్నారు. అన్ని వర్గాల సమస్యలపై చర్చించి వారిని పోరాటాల వైపు మళ్ళింప చేసి పరిష్కారం చేసేలా పోరాటాలకు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న వివిధ ప్రజాసంఘాల నాయకులు లక్ష్మి నరసయ్య, అబ్దుల్లా, రమేష్, కృష్ణ, తిమ్మన్న, రాజా, రమేష్, చిన్నన్న ఆంథోనీ నబి రసూల్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# చేపల వినియోగం పెంచేందుకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద యూనిట్లు మంజూరు

## రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వైబ్ ఇన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం

కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 11:- చేపల వినియోగం పెంచేందుకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద యూనిట్లు మంజూరు చేయడం జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.శనివారం నన్నూరు టోల్ గేట్ వద్ద ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద వైబ్ ఇన్ రెస్టారెంట్ లో చేపల విలువ ఆధారిత యూనిట్ ను పాణ్యం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి, ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేపల ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా మత్స్యకారులకు ఆదాయ వనరులు పెరుగుతాయని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం చేపల విలువ ఆధారిత యూనిట్ల ద్వారా మత్స్య పరిశ్రమను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే చేపలతో ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన వంటకాలను అందించడం ఈ రెస్టారెంట్ ప్రత్యేకతగా ఉందని తెలిపారు...జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ చేపల విలువ ఆధారిత యూనిట్ లో భాగంగా ప్రజల్లో చేపలు, రొయ్యలు, పీతల వినియోగం పై అవగాహన కల్పించే విధంగా జిల్లాలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఈ యూనిట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఇందులో 75 శాతం చేపలు, రొయ్యలు, పీతల ఐటమ్ లు ఉంటాయని, మిగిలిన 25 శాతం చికెన్, మటన్ లాంటి వంటకాలు ఉంటాయన్నారు.. యూనిట్ యొక్క ధర 50 లక్షలు అని, ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి 60 శాతం సబ్సిడీ అందచేయడం జరిగిందన్నారు.. మిగిలిన 40 శాతం లబ్ధిదారుని వాటాగా ఉంటుందన్నారు..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, అందువల్ల ప్రజలు చేపలు బాగా తిని ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి రెస్టారంట్ లు ఏర్పాటు చేయించి ప్రోత్సాహకాలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మత్స్య శాఖ, డిప్యూటీ డైరెక్టర్ డా.రంగనాథ్ బాబు, తదితరులు పాల్గొన్నారు..




# ఆత్మకూరు చెత్త నందికొట్కూరు డంపింగ్ యార్డులో వేయడం సరికాదు.

## చెత్త టిప్పర్లను అడ్డుకున్న సిపిఎం నాయకులు ప్రజాప్రతినిధులు.

## ఉన్న డంపింగ్ యార్డ్ తో దుర్వాసన భరించలేకున్న ప్రజలు.

నందికొట్కూరు అక్టోబర్ 11:-ఆత్మకూరు మున్సిపాలిటీలోని చెత్తను సేకరించి న కాంట్రాక్టర్ అధికారులు టిప్పర్ల ద్వారా నందికొట్కూరు డంపింగ్ యార్డ్ కు తరలించడం సిగ్గుచేటని మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి కౌన్సిలర్ చాందు భాష స్థానిక ప్రజలు సిపిఎం నాయకులు శనివారం చెత్త తరలిస్తున్న టిప్పర్లను అడ్డుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి,కౌన్సిలర్ చాంద్ భాష సిపిఎం నాయకులు పి. పక్కిరిసాహెబ్,మాట్లాడుతూ ఉన్న యార్డులో నే దుర్గంధం ఎద జల్లుతున్న ప్రజలు అనారోగ్యాలకు గురి అవుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు ఆత్మకూరు చెత్త ను ఇక్కడ కు తరలించడంపై శ్రద్ధ చూపడం ప్రజలు అసహన వ్యక్తం చేశారు ఆత్మకూరులో సేకరించిన చెత్త అంతా టిప్పర్ల ద్వారా నందికొట్కూరు డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్న కాంట్రాక్టర్ పై, అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు స్థానిక మున్సిపల్ అధికారులు ఆత్మకూరు చెత్తను నందికొట్కూరు డంపింగ్ యార్డ్ కు తరలించేందుకు అనుమతులు ఉన్నాయా ఎవరు ఇచ్చారని వారు ప్రశ్నించారు మున్సిపల్ చైర్మన్ కు తెలియకుండా చెత్త ను డంపింగ్ యార్డ్ లో ఎలా అనుమతి ఇచ్చారు వారు పేర్కొన్నారు,ప్రజా ప్రతినిధులు సిపిఎం నాయకులు ప్రజలతో కలిసి చెత్త తరలిస్తున్న వాహనాలను అడ్డుకొని స్టేషన్ కు అప్పగించడం జరిగింది స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై దృష్టిసారించి ఆత్మకూరు నుండి వస్తున్న చెత్తను రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు లేని పక్షంలో ప్రజల ను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని దిబ్బంధం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దూదేకుల బాబు ఖలీల్ జావిద్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రధాని సభను విజయవంతం చేయాలి..

## గిత్త.ప్రధాని సభకు 50 వేల మంది ప్రజలను తరలించాలి

## .ప్రధాని పర్యటనకు 667 ప్రత్యేక వాహనాల ఏర్పాటు.

నందికొట్కూర్ అక్టోబర్ 11:-దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాయలసీమ ముఖద్వారం అయినా కర్నూల్ జిల్లా నంద్యాల జిల్లా లలో పర్యటిస్తున్న సందర్భంగా జీఎస్టీ పై ప్రజలకు వివరించేందుకు ఏర్పాటుచేసిన బహిరంగ సభ ను జయప్రదం చేయాలని నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య కూటమి పార్టీల నాయకులకు,వివిధ శాఖల అధికారులకు పిలుపునిచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమ జీవనాడి అయినా హంద్రీనీవా ద్వారా కుప్పం నియోజకవర్గానికి నీటిని తరలించి రైతులకు సాగు,త్రాగు నీరు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు.శనివారం మాండ్ర స్వగృహంలో జరిగిన కూటమి పార్టీ శ్రేణుల సమావేశం మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి,రాష్ట్ర పార్టీ అబ్జర్వర్ దేవల్ల మురళి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొట్టమొదటిసారిగా రాయలసీమ పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా జరిగే జీఎస్టీ బహిరంగ సభకు నందికొట్కూర్ నియోజవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలించి సభను విజయవంతం చేయవలసిందిగా ఎమ్మెల్యే కూటమి పార్టీ శ్రేణులకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు పిలుపునిచ్చారు. నియోజవర్గంలోని మిడుతూరు మండల పరిధిలోని నాగలూటీ గ్రీన్ కో సోలార్ పార్కు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నియోజవర్గంలోని చదువుకున్న నిరుద్యోగులకు గ్రీన్ కో సోలార్ ఏర్పాటు వల్ల ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగం క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలపడం అభినందనీయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీఎస్టీ ని రెండు స్లాబులుగా5%,18% తగ్గించి సామాన్యులు మధ్యతరగతి ప్రజలకు ఊరట లభించిందని ఆ ఫలితాలను వివరించేందుకే దేశ ప్రధాని ఉమ్మడి కర్నూలు జిల్లాకు విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈనెల 16వ తేదీన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆరు మండలాల నుండి పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేసి ప్రజలను తరలించాలని ఆయన కూటమి పార్టీ నేతలకు,వివిధ శాఖల అధికారులకు పిలుపునిచ్చారు.ప్రధాని సభకు జన సమీకరణకు 667 ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సభకు వచ్చేటటువంటి ప్రజలకు త్రాగునీరు భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు.

అందుకు సంబంధించి మండల స్థాయి అధికారులు టిడిపి నాయకులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మరియు క్లస్టర్ ఇన్చార్జ్ లు కన్వీనర్లు,మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి,కాతా రమేష్ రెడ్డి,పలుచాని మహేశ్వరరెడ్డి,గుండ్రెడ్డి మోహన్ రెడ్డి,రవీంద్రారెడ్డి, లింగ స్వామి గౌడ్,బిజెపి, జనసేన నాయకులు చల్లా దామోదర్ రెడ్డి,నల్లమల్ల రవికుమార్,మున్సిపల్ కమిషనర్ బేబీ,ఎంపీడీవోలు, ఏపీఎంలు,ఏపీఓ లు ,పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పాస్టర్ల దినోత్సవ వేడుకల సందర్భంగా ఆరోగ్యవంతమైన క్రైస్తవ కుటుంబ నిర్మాణ సదస్సు



ఆముదాలవలస(విజయసారథి):శ్రీకాకుళం జిల్లా పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ సౌజన్యంతో ఆముదాలవలస నియోజకవర్గ కమిటీ వారి యొక్క అధ్యక్షతన అంతర్జాతీయ పాస్టర్ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ఈ యొక్క కాన్ఫరెన్స్ కి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ క్రైస్తవుడు ప్రధాన కార్యదర్శి డివిడివి కుమార్ బోస్ బాబు,కె మోజస్ (అప్పల రాముడు) మండల విద్యాశాఖ అధికారి,స్వామినాథన్ రిటైర్డ్ నోడల్ ఆఫీసర్ మనిషే ముఖ్య అతిథులుగా విచ్చేశారు మాట్లాడుతూ ప్రస్తుత దినాలలో ఆరోగ్యవంతమైన క్రైస్తవ కుటుంబ నిర్మాణం కొరకు నాయకత్వ లక్షణాలు కొరకు ఉపదేశించారు ప్రతి ఒక్కరు కూడా సమర్ధవంతమైన నాయకత్వం ద్వారానే సంఘ అభివృద్ధి తోడ్పడగలరని పిలుపునిచ్చారు ప్రస్తుత ప్రభుత్వం క్రైస్తవ మైనారిటీలకు అన్ని విధాలుగా సంక్షేమ ఫలాలు అందించి వారికి వెన్నంటి ఉంటామని బోస్ గారు తెలియజేశారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత పాస్టర్ రెవరెండ్ శామ్యూల్ అరుణ్ కుమార్ నియోజకవర్గ అధ్యక్షులు సీనియర్ సేవకులు బ్రదర్ అసిర్ కుమార్ డాక్టర్ ప్రత్తిపాటి ప్రసాదు పాస్టర్ చంద్రశేఖర్ పట్నాయక్ రెవరెండ్ కృపావరం భీమ్ పాల్ అహరోన్ రాజ్ ఏలియో జాన్ పీటర్ షడ్రక్ బాబు ఎలీషా పొందూరు ఆయా మండలాల నుండి నియోజకవర్గ స్థాయిలో జిల్లా స్థాయిలో పాస్టర్స్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అంతటా కల్తీమయం

### విద్యాంధ్ర కాస్తా మద్యాంధ్రగా మార్పు
### మహిళలంటే కూటమి నేతలకు గౌరవం లేదు
### వైకాపా మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి

విశాఖపట్టణం,అక్టోబరు11: రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదని.. కల్తీ ప్రభుత్వమని వైయస్సార్‌పీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైసిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పిల్లలకిచ్చే తాగునీరు మొదలు భోజనం, ఆసుపత్రిలో మందులు, మద్యం సహా అంతా కూటమి పాలనలో కల్తీమయమైందని మండిపడ్డారు. నాడు వైయస్.జగన్ హయాంలో విద్యాంధ్రగా ఉన్న ఏపీ చంద్రబాబు పాలనలో మధ్యాంధ్రగా మారిందని ఆక్షేపించారు. కల్తీ ప్రభుత్వం తీరు ప్రజలకు అర్ధమైందని.. ప్రజా కోర్టులో కూటమి నేతలకు తగిన శిక్ష ఖాయమని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి మహిళలంటే ఏ కోశాన గౌరవం లేకపోగా? చంద్రబాబునాయుడికి, టిడిపి నేతలకు మహిళల మాన ప్రాణాలంటే కూడా లెక్కలేదు. తమ ముడుపులు కోసం ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కల్తీమద్యం కుంభకోణమే ఇందుకు నిదర్శనం. దేశంలోనే అతిపెద్ద కల్తీమద్యం కుంభకోణం కూటమి ప్రభుత్వ హయాంలోనే పట్టుబడింది. ఈ కుంభకోణంలో సూత్రధారులు, పాత్రధారులు కూడా టీడీపీ నేతలేనని సాక్షాత్తూ ఎక్సైజ్ శాఖ అధికారులే చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులే ఊరూరా కల్తీ మద్యం సరఫరా చేస్తున్నారు. అలాంటి దుస్థితి రాష్ట్ర ప్రజలకు వచ్చింది. టీడీపీ నేతలు మహిళలు, ప్రజల ప్రాణాల పట్ల బందిపోట్లు, దోపిడీ దొంగల కంటే ఘోరంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో నారా వారి పాలన కాస్తా కల్తీ సారావారి పాలనగా మారింది. రాష్ట్రాన్ని చీఫ్ మినిష్టర్ పరిపాలిస్తున్నట్టు కాక చీఫ్ లిక్కర్ మాఫియా పాలిస్తున్న చందంగా తయారైంది. ఇది మంచి ప్రభుత్వం కాదు.. రాష్ట్రాన్ని కల్తీ మద్యంలో ముంచే ప్రభుత్వమన్న విషయం కూడా తేలిపోయింది. ప్రజలకు అందిస్తున్నది కూడా సుపరిపాలన కాదు కల్తీపాలన అన్నది కూడా ప్రజలకు అర్ధమయింది. ఇది కూటమి ప్రభుత్వ పాలన కాదు, కల్తీ ప్రభుత్వ పాలన, ప్రజలకు అందుతున్నది గుడ్ గవర్నెన్స్ కాదు.. కల్తీ మద్యాన్ని అందిస్తున్న పాలన అన్న విషయం కూడా తేలిపోయింది. వైయస్ జగన్ హయాంలో రాష్ట్రాన్ని నాణ్యమైన విద్యాంధ్రప్రదేశ్, వైద్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలని తాపత్రయపడితే.. చంద్రబాబు నాయుడు మాత్రం నాసిరకం మధ్యాంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ప్రయత్నిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కారణం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి రాష్ట్రంలో మద్యం అమ్మకాలు జోరు పెరగ్గా.. కల్తీ మద్యం అమ్మకాల కోసం అయితే చంద్రబాబు ఏకంగా ప్రణాళికలు రచిస్తున్నారు.



## నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొల్ల బత్తుల కార్తీక్



నంద్యాల(విజయ సారథి):నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఉదయం కొల్ల బత్తుల కార్తీక్ నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో అధికారుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, సహచర అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లా పరిపాలనలో సమర్థత, పారదర్శకతను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల ఫలితాలను ప్రజలకు చేరవేసే దిశగా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు

## శ్రీ మఠం పీఠాధిపతికి తులాభారం



.మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీకి శనివారం తులాభారం నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన బసవరాజు, వారి కుటుంబ సభ్యులు కలిసి పీఠాధిపతికి బియ్యం, కంది బేడలు, కలకండ తదితర వస్తువులతో తులాభారం చేశారు. అనంతరం పీఠాధిపతి తులాభారం చేసిన కుటుంబ సభ్యులను రాఘవేంద్ర స్వామి జ్ఞాపిక, ఫలమంత్రాక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు

# జిల్లాలో ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలి

### మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్



కర్నూలు(విజయసారథి):జిల్లాలో ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ పేర్కొన్నారు. జిల్లాలో అక్టోబర్ 16 వ తేదీన ప్రధాన మంత్రి పర్యటిస్తున్న సందర్భంగా ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలో సభా ప్రాంగణంలోని కంట్రోల్ రూమ్ లో ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్, ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ సమీక్ష నిర్వహించారు.సమీక్షలో ఐఏఎస్ అధికారులు,రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు ప్రధాని వస్తున్న క్రమంలో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మన కుటుంబంలో జరుగుతున్న ఒక కార్యక్రమంగా భావించి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.రాబోయే 3 - 4 రోజులు రాత్రి, పగలు కష్టపడి పని చేస్తేనే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలమన్నారు.సభా ప్రాంగణంలో పార్కింగ్ వద్ద 1-2 ర్యాంపు లు ఏర్పాటు చేయాలన్నారు.ఆహార పంపిణీతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిర్దేశిత ప్రాంతాల్లో భోజన ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు.దూర ప్రాంతాల నుండి సభకు వచ్చేవారికి ఆహార ఏర్పాట్లపై దృష్టి పెట్టాలన్నారు.ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించి ఏ వాహనం ఎక్కడికి వెళ్లాలనే విషయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. స్థానికంగా టోల్ గేట్స్ వల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఒక రోజు పాటు టోల్ ఫీజు లేకుండా ఫ్రీగా ఓపెన్ చేయాలని మంత్రి సూచించారు.రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు సాధారణ ప్రజానీకం కూడా వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రధాని పర్యటన ను అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో.విజయవంతం చేద్దామని తెలిపారు.ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శ్రీశైలం దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం మధ్యాహ్నం కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారని తెలిపారు. సభకు 3 లక్షల మంది ప్రజలు రానున్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.జర్మన్ హ్యాంగర్ బయట కూడా అవసరమైన బ్యారికేడింగ్, లైటింగ్ తదితర సదుపాయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వెన్యూ ఇంచార్జిలను ఆదేశించారు.సభ ప్రాంగణం లోనికి పెన్, నోట్స్, మ్యాచ్ బాక్స్, సిగరెట్, స్నాక్స్ లాంటివి ఏవీ అనుమతించడం జరగదని, కేవలం నీటిని కప్ ల ద్వారా ట్రే లో అందిస్తారన్నారు.సభకు హాజరు అయ్యే ప్రతి ఒకరు ఖచ్చితంగా 12 గంటలకు సభలో ఉండాలన్నారు. ప్రజలను బస్సులో తీసుకొని 12 గంటల లోపు వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. అదే విధంగా వారికి భోజనం ఇచ్చి బస్సు ఎక్కించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లను ఆదేశించారు.పార్కింగ్ కి సంబంధించి 350 ఎకరాలలో 11 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వివిఐపి పార్కింగ్ కి సంబంధించి అదనంగా 40 ఎకరాల విస్తీర్ణంలో సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ కి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు. 11 రోడ్లలో ఏ రోడ్డు ఏ పార్కింగ్ కి వెళ్తుందనే విషయాలను వెరిఫై చేసుకోవాలని, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించుకోవాలని సంబంధిత ఐఏఎస్ అధికారికి సూచించారు.సభా వేదిక కు వచ్చే ప్రదేశంలో రోడ్ రిపేర్స్ ఉంటే ఆర్ అండ్ బి, ఎన్ హెచ్ అధికారులకు లిస్ట్ ఇవ్వాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.. విద్యుత్, లైటింగ్ కి సంబంధించిన ఏర్పాట్లలో లోటుపాట్లు ఉండకూడదన్నారు.అదే విధంగా అవసరమైనన్ని అగ్ని మాపక వాహనాలను ఎక్కువగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.మెడికల్ పరంగా 10 బెడెడ్ ఆసుపత్రులను, 20 బెడెడ్ ఆసుపత్రులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.సెక్యూరిటీ పరంగా 250 సీసీ కెమెరా లను ఏర్పాటు చేస్తారన్నారు.అందుకు సంబంధించిన హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ స్టేట్ ఫైబర్, జియో, ఎయిర్టెల్ వారు చూసుకోవాలన్నారు.అదే విధంగా కంట్రోల్ రూమ్ లో ఉండే ఎల్ఈడి స్క్రీన్ లో రియల్ టైమ్ బ్రాడ్కాస్టింగ్ డిస్ప్లే జరగాలన్నారు.ఒక పార్కింగ్ స్థలంలో ప్రక్కన ఉన్న కెనాల్ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని హెచ్ ఎన్ ఎస్ ఎస్ , ఇరిగేషన్ ఎస్ఈ లను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన సంబంధించిన పనులు పకడ్బందీగా జరగాలన్నారు. పార్కింగ్ ఏరియాలో ఫుడ్ కౌంటర్, మెడికల్ టీమ్, సౌండ్ సిస్టం, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పార్కింగ్ ఏరియాలో పార్కింగ్ నెంబర్ తో సైన్ బోర్డు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. నల్ల మట్టి ఉన్న పార్కింగ్ ఏరియాలో వర్షం కురిసినప్పుడు వాహనాలకు ఇబ్బంది రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధించిన పార్కింగ్ ఇన్చార్జి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిపాడ్ దగ్గర ఉన్న వి.వి.ఐ.పి ఉన్న సందర్భంలో వారికి సంబంధించిన గ్రీన్ రూమ్, మొదలగు సదుపాయాలు పక్కాగా నిర్వహించుకోవాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశించారు. హెలిపాడ్ దగ్గర రోడ్డు కండిషన్ చెక్ చేసుకోవాలని, అలాగే బారికేడింగ్ పక్కాగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఏదైనా చిన్న చిన్న మార్పులకు ఆదేశాలు వచ్చిన వాటికి అనుగుణంగా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. రూట్ - 1లో ఆదోని ,మంత్రాలయం, వాయ చిన్నటేకూర్, సభ ప్రాంగణం, రూట్ - 2 ఎమ్మిగనూరు, కోడుమూరు, లద్దగిరి వాయ చిన్నటేకూరు, తడకనపల్లె రోడ్డు, సభ ప్రాంగణం, రూట్ - 3 ఆలూరు వాయ ఈదుల దేవరబండ, క్రిష్ణగిరి, వెల్దుర్తి, చిన్నటేకూరు, తడకనపల్లె రోడ్డు, సభ ప్రాంగణం, రూట్ - 4 డోన్ ,పత్తికొండ, వయా చిన్నటేకూరు తడకనపల్లె రోడ్డు సభ ప్రాంగణం, రూట్ 5 నంద్యాల ఆళ్లగడ్డ బనగానపల్లె నందికొట్టుకురు, సభ ప్రాంగణం, కర్నూల్ అర్బన్ - నంద్యాల చెక్ పోస్ట్, సభ ప్రాంగణం, సభ ప్రాంగణంలో ప్రతి ఏరియాలో శానిటేషన్ సిబ్బంది ఏర్పాటు చేసి ప్రతి ఏరియా పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రేపటి లోపల బారి కెడింగ్ పనులు పూర్తి చేయాలన్నారు.సభకు వచ్చిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.కొన్ని పార్కింగ్ ప్రదేశాల్లో ర్యాంప్ ఏర్పాట్లు చేయాలన్నారు. రేపటి నుండి సభ ప్రాంగణం ఎస్.పి.జి వారి ఆధ్వర్యంలో ఉంటుందని తెలిపారు..ఎస్.పి.జి సెక్యూరిటీకి సహకరించాలన్నారు. రోడ్డు పనులు త్వరతగతిన పూర్తి చేయాలన్నారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దామన్నారు.2004వ సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఓర్వకల్లు వచ్చారని, 21 సంవత్సరాలు తర్వాత కర్నూలు జిల్లాకు ప్రధానమంత్రి రానున్న నేపథ్యంలో పర్యటనను విజయవంతం చేయాలన్నారు.సమావేశంలో ఐఏఎస్ అధికారి ప్రసన్న వెంకటేష్, విజయ సునీత, శివ్ నారాయణ్, డా.బి.నవ్య, గణేష్ కుమార్, గీతాంజలి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు, టీడీపీ జిల్లా ఇంచార్జి తిక్కా రెడ్డి,టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం ద్వారా జిల్లాకు ఎంతో లబ్ధి

### ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
### పీఎం ధన్-ధాన్య కృషి యోజన కింద అమలుతో జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోగం
### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం(విజయసారథి):న్యూఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ (ఎన్.ఏ.ఎస్.సి) నుంచి శనివారం నిర్వహించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికెవై) పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ భారత దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొన్నారు.అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నుంచి వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఏడిసిసి బ్యాంక్ చైర్ పర్సన్ ఎం.కేశవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ ఎన్.వెంకటేష్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆర్డీటీ ఏకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ జి.నారాయణస్వామి, రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ నరేష్, బిజెపి పార్లమెంట్ ఇంచార్జ్ లలిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రైతులు ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామన్నారు. పాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, వ్యవసాయ రంగంలో నేడు ధనధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత అనే రెండు పథకాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏ పథకం ప్రారంభించిన పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని, రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఏనాడు పట్టించుకోలేదని, రైతులు ముఖాల్లో ఆనందం చూడాలనేదే మా మొదటి ప్రాధాన్యత అని, రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మొట్టమొదటిగా వెనుకబడిన అనంతపురం జిల్లాని ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన స్కీంకు ఎంపిక చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. భారత దేశంలోనే అత్యంత అల్ప వర్షపాతం నమోదు కాబడే రెండవ జిల్లా అయిన ఈ జిల్లాకు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. వ్యవసాయానికి సంబంధించి మేలైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఎరువుల వాడకం, యాంత్రీకరణ ద్వారా ఉత్పాదక శక్తిని పెంచడం, పంట సాగుల ప్రోత్సాహం అందించడం పాడి మరియు చేపల పెంపకంతో సమీకృత వ్యవసాయం చేసేలా చేయూత ఇవ్వడం కోల్డ్ స్టోరేజ్ లు, ప్యాకేజింగ్ మరియు గ్రేడింగ్ యూనిట్లు, వేర్ హౌజ్ ఏర్పాటు చేయడం, రైతులకు తక్కువ వడ్డీ కే స్వల్ప మరియు దీర్ఘకాలిక రుణాలు అందించే ప్రక్రియ మరింత సులభతరం కావటం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ప్రోత్సహించడం, డ్రిప్ ఇరిగేషన్ ను మరింత విస్తరించడం, చెరువులని, కుంటలని పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో అనంతపురం జిల్లాలో డ్రిప్ సౌకర్యం ప్రతి రైతుకి అందజేసినందువల్ల డ్రిప్ సౌకర్యాన్ని ఉపయోగించుకున్న జిల్లాగా దేశంలో రెండవస్థానాన్ని పొందిందని, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అనంతపురం జిల్లా ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఏపీగా పిలవబడుతోందన్నారు. ఎన్నో అద్భుతమైనటు వంటి అవకాశాలు పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ద్వారా రైతులకు సహాయం చేస్తునందుకు జిల్లా వాసుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం అమలు వల్ల జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోకరంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద దేశంలో 100 జిల్లాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించగా, అందులో అనంతపురం జిల్లాతోపాటు శ్రీ సత్యసాయి, అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య జిల్లాలు ఉన్నాయన్నారు. ఈ పథకం అమలుతో జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, పంట వైవిధ్యం పెరుగుదల, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, పంట అనంతర నిల్వ మరియు విలువ జోడింపును పెంచడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేయడం లక్ష్యాలుగా ఉన్నాయన్నారు. పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకంను సమర్థవంతమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి పిడి రఘునాథ రెడ్డి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, డిఆర్డీఏ పిడి శైలజ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్, రెడ్స్ సంస్థ భానుజ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com